ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 02-02- 2025 | సంపుటి: 15 , సంచిక: 304 | నిజామాబాద్ | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## వేతన జీవులకు
# పన్ను బొనాంజా



- రూ.12.75 లక్షల వరకు ఐటీ లేదు
- కోటి మందికి ఊరట.. కేంద్రానికి తగ్గనున్న లక్ష కోట్ల ఆదాయం
- వృద్ధి రేటు పెంచడమే ధ్యేయంగా వ్యూహం
- ఐదేళ్లలో కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు
- క్యాన్సర్ చికిత్సకు ప్రతి జిల్లాలో ఓ డేకేర్

న్యూఢిల్లీ : ఏటా బడ్జెట్‌కు ముందు వేతన జీవుల ఎదురుచూపులు! కనీసం ఈసారైనా ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెంచుతారా అని! అయినా.. బడ్జెట్లో వారికి నిరాశ తప్పేది కాదు! ఈసారి కూడా బడ్జెట్‌కు ముందు రకరకాల ఊహాగానాలు! ఆదాయపు పన్ను పరిమితిని రూ.10 లక్షల దాకా పెంచవచ్చంటూ అంచనాలు! ఐనా.. ఎక్కడో అనుమానం.. ఈసారి కూడా ఊరట ఉండదేమోనని! కానీ, బడ్జెట్లో ఊరట ఇవ్వడం కాదు.. ఎవరూ ఊహించని విధంగా భారీ బొనాంజానే ప్రకటించారు! కొత్త పన్ను విధానంలో ఏకంగా రూ.12.75 లక్షల వరకూ ఆదాయంపై పన్ను మినహాయించారు! ఈ పరిమితికి మించి ఒక్క రూపాయి పెరిగినా మళ్లీ శ్లాబుల పరిధిలోకి వెళ్లక తప్పదు! కానీ, ఈసారి శ్లాబుల్లోనూ ఉపశమనం కల్పించారు! వెరసి, వరుసగా ఎనిమిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వేతన జీవులపై వరాల వర్షం కురిపించారు! దాదాపు కోటి మందికి లబ్ధి చేకూర్చారు! వ్యవసాయానికి మరింత సాయం చేశారు! యువత ఉపాధికి హామీ ఇచ్చారు! ఎంఎస్ఎంఈలకు చేయూత అందించారు! విద్య, వైద్య రంగాలపై ఫోకస్ పెంచారు! ఎప్పట్లాగే, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశారు! అభివృద్ధి రాగంలో సంక్షేమ పాట పాడారు! 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ అప్పారావు కవితతో ప్రారంభించి వచ్చే (2025-26) ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మల శనివారంనాడు పార్లమెంటులో ప్రవేశపెట్టారు! సంస్కరణలనే ఇంధనంతో అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ వికసిత భారత్ లక్ష్య సాధనకు సంకల్పం చెప్పుకొన్నారు. ఇప్పటికే 71 శాతం మంది ఉద్యోగులు కొత్త పన్ను విధానంలోకి మారిపోయారు.

తరువాయి 2వ పేజీలో...



## 1.63 లక్షల కోట్లు అడిగితే..
# రూపాయి కూడా ఇవ్వలేదు

- బడ్జెట్‌లో తెలంగాణకు ద్రోహం
- జీడీపీకి 5% వాటా అందిస్తున్న రాష్ట్రంపై ఇంత నిర్లక్ష్యమా?
- బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చినా.. నిధులివ్వలేదు
- సాగునీటి ప్రాజెక్టులు, విమానాశ్రయాన్ని పట్టించుకోలేదు
- సెస్‌ల పెంపుతో రాష్ట్రాల పన్నుల వాటా తగ్గే ప్రమాదం
- మంత్రులతో సీఎం రేవంత్ భేటీ.. బడ్జెట్‌పై తీవ్ర ఆగ్రహం
- బడ్జెట్లో వివక్షకు వ్యతిరేకంగా నేడు కాంగ్రెస్ ధర్నా

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రజాకలం ప్రతినిధి): కేంద్ర బడ్జెట్ తెలంగాణ హక్కులను, ఆకాంక్షలను కాలరాసిందని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర స్థాయిలో ఆక్షేపించిం ది. రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి అంశాలను పట్టించుకోలేదని విమర్శించింది. స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)కి 5% వాటాను అందిస్తున్న తెలంగాణను కేం ద్రం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించింది. రాష్ట్రం నుంచి రూ.26 వేల కోట్ల పన్ను ఆదాయం కేంద్రానికి వెళ్లిందని, 8 మంది బీజేపీ ఎంపీలను తెలంగాణ గెలిపించి పంపించిందని గుర్తుచేసింది. అయినా.. తెలంగాణకు ప్రధాని మోదీ ద్రోహం చేశారని విమర్శించింది. ఈ బడ్జెట్‌లో కేంద్ర సెస్‌లను మరింత పెం చుకుందని, దానివల్ల రాష్ట్రాల పన్నుల వాటాలు తగ్గే ప్రమాదముందని ఆందోళన వ్యక్తంచేసింది. కేంద్ర సౌజన్య పథకాలపై రాష్ట్రాలు ఆధారపడేలా నిధులు పెంచిందని,

తరువాయి 2వ పేజీలో...

## బడ్జెట్‌లో పైసా
# విదల్చని కేంద్రం..


### గ్రాంట్లనూ కేటాయించని వైనం - మూసీ, మెట్రోలకు నిధుల్లేవు
### విభజన హామీలు.. గిరిజన వర్సిటీ, స్టీల్‌ప్లాంట్, కోచ్ ఫ్యాక్టరీ తూచ్

హైదరాబాద్, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మళ్లీ మొండిచెయ్యే ఎదురైంది. హైదరాబాద్ చుట్టుపక్కల చేపట్టనున్న ప్రాజెక్టులు.. రాష్ట్రానికి సంబంధించిన ప్రాధాన్యమైన ప్రాజెక్టులకు నిధులు, అనుమతుల మంజూరు కోరుతూ ప్రభుత్వం పలు ప్రతిపాదనలు చేసినా దేనికీ నిధులివ్వలేదు. గోదావరి బేసిన్‌లోని మల్లన్నసాగర్ నుంచి 15 టీఎంసీలను మూసీకి తరలించడానికి 'గోదావరి-మూసీ అనుసంధాన' ప్రాజెక్టుకు ప్రత్యేక గ్రాంటు కింద రూ.7,440 కోట్లు అడిగినా కనికరించలేదు. మెట్రో రైలు రెండో దశ కింద రూ.24,269 కోట్లతో 76.4 కిలోమీటర్ల పొడవుతో ఐదు కారిడార్ల



నిర్మాణానికి నిధుల మంజూరును పట్టించుకోలేదు. 'పాలమూరు-రంగారెడ్డి' ఎత్తిపోతలకు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద 60 శాతం నిధులివ్వాలని విన్నవించినా దాని ఊసెత్తలేదు. మూసీ రివర్ ఫ్రంట్‌కు రూ.14,100 కోట్లు, రీజినల్ రింగు రోడ్డుకు రూ.34,367 కోట్లు,

తరువాయి 2వ పేజీలో...



## అప్పుడే ఎండలు!
### పగటి పూట 35 డిగ్రీల ఉష్ణోగ్రత

హైదరాబాద్ : చలికాలం పూర్తికాక ముందే ఎండలు మొదలయ్యాయి. ఫిబ్రవరి తొలివారంలోనే పగటి పూట 35 డిగ్రీలకు దగ్గరగా ఉష్ణోగ్రతలు నమోదవడంతో మధ్యాహ్నం ఎండ తీవ్రత పెరిగింది. శనివారం హైదరాబాద్‌లో గరిష్ఠంగా 34.4 డిగ్రీలు, కనిష్ఠంగా 17.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఉదయం వేళల్లో ప్రధాన రహదారులను పొగమంచు కప్పేస్తున్నా రాత్రి పూట పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 20 డిగ్రీలు ఉంటున్నాయి. పగలు, రాత్రి సమయాల్లో సాధారణం కంటే 2-4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఉక్కపోత మొదలైంది. ఫిబ్రవరి తొలివారంలో పరిస్థితులు ఇలా ఉంటే మార్చి, ఏప్రిల్ నెలల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఏ స్థాయిలో పెరుగుతాయోనని గ్రేటర్ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు
# తీరని అన్యాయం


### ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని చెప్పారు. కేంద్ర జీడీపీలో రాష్ట్రం వాటా 5 శాతంగా ఉన్నా ఆ మేరకు నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని గుర్తుచేశారు. గతంలో కంటే 12 శాతం పెరిగినా రాష్ట్రంపై చిన్నచూపు చూడటానికి రాజకీయ కారణాలే కారణమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చినా కూడా రాష్ట్ర ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు. బీహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యతనివ్వడం కక్ష సాధింపు కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కలు

తరువాయి 2వ పేజీలో...

# 55.85% బీసీలు!



### - కులగణన సర్వేలో వెల్లడి.. నేడు ఉపసంఘానికి నివేదిక
### - 5న క్యాబినెట్, అసెంబ్లీ సమావేశం, బీసీ కోటాపై తీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్రంలోని మొత్తం జనాభాలో బీసీలు సగానికి పైగా ఉన్నారు. వీరు 55.85 శాతం ఉన్నారని ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో తేలింది. ఇందులో 42% మంది హిందూ మతానికి చెందిన బీసీలు కాగా.. 13.85% మంది మైనారిటీ, ఇతరులు ఉన్నారు. దీంతో పాటు ఎస్సీలు, ఎస్టీలు, ఇతర కులాలకు సంబంధించిన లెక్కలను అధికారులు తేల్చారు. 1,450-1,500 పేజీలతో సర్వేకు సంబంధించిన వివరాలతో నివేదికను రూపొందించారు. సమగ్ర కుల సర్వే వివరాల నివేదికను ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మంత్రివర్గ ఉపసంఘానికి అధికారులు అందజేయనున్నారు. ఆ నివేదికపై ఉపసంఘం అధ్యయనం చేయనుంది. 5న రాష్ట్ర మంత్రి వర్గం సమావేశం కానుంది. ఆ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. అదే రోజు మధ్యాహ్నం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి, బీసీల రిజర్వేషన్లపై ఒక తీర్మానం చేసి.. దాన్ని కేంద్రానికి పంపనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఆ మేరకు బీసీల రిజర్వేషన్లను పెంచేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ మేరకు రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్లు మించకుండా, న్యాయపరమైన సమస్యలు లేకుండా ఉండేలా ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. కాగా, మార్చి 20 నాటికి రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను పూర్తిచేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆ దిశగా పంచాయతీరాజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నారు. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు అవసరమైన కార్యాచరణ చేపడుతోంది. కుల సర్వే నివేదిక ప్రభుత్వానికి చేరనుండడంతో ఎన్నికల అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

**బీసీ కమిషన్..**

**కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్..**

తెలంగాణ ఏర్పాటైన తర్వాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సర్వే చేపట్టింది.

తరువాయి 2వ పేజీలో...

# దేశమంటే కొన్ని రాష్ట్రాలేనా..



### - బడ్జెట్‌పై హరీష్ విమర్శలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నామని అన్నారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని తెలిపారు. దేశమంటే మట్టి కాదోయో దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరమని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం అంటూ మండిపడ్డారు.

**తెలంగాణకు చోటు లేదా..**

"2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు.. 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది" అంటూ విమర్శలు గుప్పించారు.

**మరోసారి మోసపోయాం..**

కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోసపోయిందన్నారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదన్నారు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని వ్యాఖ్యలు చేశారు.

తరువాయి 2వ పేజీలో...

# వేతన జీవులకు పన్ను బొనాంజా

మొదటి పేజీ తరువాయి...

ఇప్పుడు భారీ బొనాంజా ప్రకటించడంతో మరింత మంది ఈ విధానంలోకి మళ్లడం ఖాయం. తద్వారా, ఇక, రాయితీలతో కూడిన పాత పన్ను విధానానికి చెల్లుచీటీ ఇచ్చేసినట్లే!! అంతేనా.. వారం రోజుల్లోనే పార్లమెంటులో కొత్త ఐటీ చట్టాన్ని ప్రవేశపెడతామని కూడా బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు.

**ఎందుకీ భారీ పెంపు!?**

ఎన్నికలు అంతస్సూత్రంగా లేకుండా ఎటువంటి నిర్ణయాలూ ఉండవు కదా! గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయేకు అరకొర మెజారిటీయే వచ్చింది! ఇందుకు వేతన జీవుల్లో అసంతృప్తి ఓ కారణమనే వాదన ఉండనే ఉంది. దీనికితోడు, ఇప్పుడు ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అక్కడ గెలుపోటముల్లో ఉద్యోగులు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. దీనికితోడు, బిహార్లోనూ అసెంబ్లీ ఎన్నికలు రానున్నాయి! ఇక, మధ్య తరగతి తమకు అండ దండ అనేది బీజేపీ అంచనా. అదే సమయంలో, కొనుగోలు శక్తి క్షీణించడంతో వృద్ధి రేటు మందగించిందని ఆర్థిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు! కరోనా అనంతర పరిణామాలతో ప్రజలు పొదుపుపై ఎక్కువ దృష్టి పెట్టారు! కొనుగోలు శక్తి తగ్గిపోయింది! ఇది ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపుతోంది. అందుకే వృద్ధి రేటును పెంచడంపై ఈసారి బడ్జెట్లో దృష్టిసారించారు. ఇటు ఉద్యోగుల ఆశలను నెరవేరుస్తూనే అటు వృద్ధి రేటు అంచనాను పెంచడానికి వ్యూహం రచించారు. 'మీ చేతికి మరిన్ని డబ్బులు వచ్చేలా చేస్తాం.. వాటిని ఆదా చేయకుండా ఎంజాయ్ చేయండి' అంటూ బడ్జెట్లో పరోక్షంగా సంకేతమిచ్చారు. మొబైల్స్, కంప్యూటర్లు, కార్లు వంటి వాటిని కొనుక్కోండని సూచించారు. అందుకే, మేకిన్ ఇండియా లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి పరోక్ష పన్ను నుంచి మినహాయింపు ఇచ్చారు. తద్వారా, ఫోన్లు, ఈవీ కార్లు, టీవీల ధరలు తగ్గనున్నాయన్న మాట. ఇక, ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచడం ద్వారా కేంద్రానికి రూ.లక్ష కోట్ల ఆదాయం తగ్గుతుందని అంచనా. ఉద్యోగుల జేబుల్లోకి వెళ్లే ఈ లక్ష కోట్లు తిరిగి మార్కెట్లోకి వస్తాయని, తద్వారా వృద్ధి రేటు పెరుగుతుందని కేంద్రం భావిస్తోంది. ఐటీ మినహాయింపుతో లక్ష కోట్ల ఆదాయం తగ్గుతుందని చెప్పినా.. కేంద్ర నికర పన్ను ఆదాయం రూ.25.57లక్షల కోట్ల నుంచి రూ.31.47 లక్షల కోట్లకు పెరుగుతుందని పేర్కొనడం గమనార్హం.

**అన్నదాతకు మరింత చేయూత..** బడ్జెట్లో అన్నదాతపై వరాల జల్లులు కురిపించారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలను రూ.5 లక్షలకు పెంచారు. పీఎం ధన ధాన్య క్రిషి యోజన కింద వంద జిల్లాల్లో 1.7 కోట్ల మంది రైతులకు అగ్రి డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ అమలు చేయనున్నారు. పత్తి సాగు, ఉత్పత్తిని పెంచడానికి మిషన్ ఏర్పాటు, పప్పు ధాన్యాల్లో స్వయం సమృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. కొత్తగా పరిశ్రమలు ప్రారంభించే 5లక్షల మందికి రాబోయే ఐదేళ్లలో రూ.2 కోట్ల వరకూ రుణాలు ఇచ్చేందుకు కొత్త పథకాన్ని ప్రకటించారు. ఇప్పటి వరకూ బొమ్మలు అంటే మేడిన్ చైనా కదా! ఇప్పుడు మేడిన్ ఇండియా బొమ్మల తయారీకి చర్యలు తీసుకోనుంది. బిహార్లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీని ఏర్పాటు చేయనుంది.

**విద్య, వైద్యంపై ఫోకస్**

విద్య, వైద్య రంగాలపై ఈసారి బడ్జెట్లో దృష్టి సారించారు. రాబోయే ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే పది వేల సీట్లు పెరగనున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో క్యాన్సర్ చికిత్సకు డేకేర్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. 36 ప్రాణాధార మందులపై పరోక్ష పన్ను తగ్గించారు. ఇక, విద్యా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కలగనుంది. రూ.10 లక్షల వరకూ విద్యా రుణాలపై టీసీఎస్ (ట్యాక్స్ కలెక్షన్ ఎట్ సోర్స్)ను తొలగించింది. అన్ని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, పీహెచ్‌సీలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీని అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 50 వేల అటల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నారు. రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రారంభించనున్నారు. ఐఐటీల సామర్థ్యాన్ని పెంచడానికి భారీగా నిధులు కేటాయించారు. యువత నైపుణ్యం పెంచడానికి నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్ ఏర్పాటు చేయనున్నారు. దేశవ్యాప్తంగా కోటి మంది గిగ్ వర్కర్లకు బీమా కల్పించడానికి పథకాన్ని అమలు చేయనున్నారు. వృద్ధులపైనా బడ్జెట్లో కనికరం చూపించారు. వడ్డీల రూపంలో వచ్చే ఆదాయం రూ.50 వేలు దాటితే గతంలో టీడీఎస్ కట్ చేసేవారు. ఇప్పుడు ఆ పరిమితిని లక్షకు పెంచారు. అలాగే, వడ్డీల రూపంలో వచ్చే ఆదాయంపై టీడీఎస్ మినహాయింపు పరిమితిని కూడా రూ.2.4 లక్షల నుంచి రూ.6 లక్షలకు పెంచారు.

**రాష్ట్రాలకూ మరిన్ని నిధులు**

వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరిన్ని నిధులు అందనున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా రాష్ట్రాలకు 1.5 లక్షల కోట్ల వడ్డీ రహిత రుణాలను అందిస్తామని బడ్జెట్లో ప్రకటించారు. విద్యుత్తు సంస్కరణలను అమలుచేసిన రాష్ట్రాలకు జీఎస్డీపీలో అదనంగా 0.5శాతం రుణాలను అందిస్తామని తెలిపారు. జల్ జీవన్ మిషన్‌ను 2028 వరకూ కొనసాగిస్తుండడంతో రాష్ట్రాల్లో మంచినీటి సదుపాయాల కల్పనకు నిధులు రానున్నాయి. నగరాలను గ్రోత్ హబ్‌లుగా తీర్చిదిద్దడానికి 'అర్బన్ చాలెంజ్ ఫండ్' కింద లక్ష కోట్లను కేటాయించారు. ఇప్పటి వరకూ సౌర, పవన విద్యుత్తుపై దృష్టిసారించిన కేంద్రం.. ఇప్పుడు అణు విద్యుదుత్పత్తికి న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌ను ఏర్పాటు చేయనుంది. బడ్జెట్లో పర్యాటక రంగ అభివృద్ధికి కూడా పెద్దపీట వేసింది.

**బాకీల చెల్లింపులకు అగ్ర స్థానం**

కేంద్రానికి వచ్చే ప్రతి రూపాయిలో 66 పైసలు ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ద్వారానే వస్తున్నాయి. మరో మాటలో చెప్పుకోవాలంటే.. కేంద్రానికి వచ్చే ప్రతి రూపాయిలో 24 శాతం అప్పుల ద్వారానే! మరో 22 శాతం ఆదాయ పన్ను ద్వారా వస్తుంటే.. 18 శాతం జీఎస్టీ, ఇతర పన్నుల ద్వారా వస్తోంది. ఇక, ఖర్చుల్లోనూ ఇదే తీరు. రాష్ట్రాలకు పన్నుల వాటా కింద 22 శాతం చెల్లిస్తుంటే..అప్పులపై తెచ్చిన బాకీలు, వడ్డీల చెల్లింపునకే మరో 20శాతం ఖర్చు చేస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.14.82లక్షల కోట్ల రుణం తీసుకుంటామని బడ్జెట్లో పేర్కొంది. ఇక, కేంద్ర పథకాలకు 16శాతం వెచ్చిస్తోంది. ఇక, మౌలిక సదుపాయాల కల్పనకు వెచ్చించే క్యాపెక్స్ కేటాయింపులను రూ.11.11లక్షల కోట్లుగా పేర్కొంది. నిజానికి, గత బడ్జెట్లోనూ ఇంతే మొత్తం కేటాయించింది. కానీ, ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో ఎన్నికల హడావుడి ఉండడంతో దానిని రూ.10.18 లక్షల కోట్లకు తగ్గించింది.

**ప్రజల జేబులు నింపే బడ్జెట్: మోదీ**

బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములను చేసే బడ్జెట్ అని కొనియాడారు. పొదుపు, పెట్టుబడులు పెరగడంతో పాటు వినియోగం, వృద్ధి సాధ్యమన్నారు. సాధారణంగా బడ్జెట్‌లన్నీ ప్రభుత్వ ఆదాయం పెంచేందుకు, ఖజానా నింపేందుకు రూపొందిస్తుంటారని, అయితే ఈ బడ్జెట్ మాత్రం ప్రజల జేబులు నింపుతుందని ప్రధాని చెప్పారు. యువత కోసం అనేక రంగాల్లో చర్యలు తీసుకోవడం ద్వారా వికసిత్ భారత్ వైపు దృఢంగా అడుగులు పడినట్లేనన్నారు. బడ్జెట్‌లో తయారీ పరిశ్రమకు సంబంధించి తీసుకున్న చర్యలతో భారత్‌లో తయారైన వస్తువులకు అంతర్జాతీయంగా గిరాకీ లభించబోతుందన్నారు. పన్ను మినహాయింపులతో మధ్యతరగతివారికి, ఉద్యోగులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.

**'వికసిత్ భారత్'కు బ్లూప్రింట్: బీజేపీ**

రైతుల నుంచి మధ్యతరగతి ప్రజల వరకు ప్రతి వర్గాన్ని.. అలాగే పోషకాహారం నుంచి ఆరోగ్యం వరకు, స్టార్టప్‌ల నుంచి ఇన్నోవేషన్, పెట్టుబడుల వరకు ప్రతి రంగాన్నీ ఈ బడ్జెట్ కవర్ చేస్తోందని, మోదీ స్వయం సంవృద్ధి భారత్‌కు ఇది రోడ్ మ్యాప్ అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా 'ఎక్స్'లో పేర్కొన్నారు. ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందిన గొప్ప భారత్ దిశగా మోదీ విజన్‌కు ఇది బ్లూప్రింట్ అన్నారు. వికసిత్ భారత్ దిశగా అద్భుత బడ్జెట్‌ను ప్రవేశపెట్టారంటూ నిర్మలకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందనలు తెలిపారు. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా విజనరీ రోడ్‌మ్యాప్ అంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రశంసలు కురిపించారు. మోదీకి కృతజ్ఞతలు, నిర్మలకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సూక్ష్మగ్రాహ్యతను ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తోందని కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ కొనియాడారు. ఇది అభివృద్ధి దిశగా దృష్టి కేంద్రీకరించిన బడ్జెట్ అని, నిరంతర వృద్ధి, దృఢమైన స్వయం సంవృద్ధి, సుసంపన్నమైన వికసిత్ భారత్‌కు వేసిన పునాదిగా బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా అభివర్ణించారు.

# 1.63 లక్షల కోట్లు అడిగితే.. రూపాయి కూడా ఇవ్వలేదు

మొదటి పేజీ తరువాయి...

సీఎస్ఎస్‌లను రాష్ట్రాలు వర్తింపజేసుకోవాలా? లేదా? అన్న స్వయం నిర్ణయాధికారాన్ని విస్మరించిందని విమర్శించింది. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర బడ్జెట్‌పై చర్చించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డి.శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై భట్టివిక్రమార్క ఓ పత్రికాప్రకటనను విడుదల చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా ఈ అంశంపై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి ప్రాధమ్యాలను కేంద్రం అర్థం చేసుకోలేకపోయిందని రాష్ట్ర ప్రభుత్వం విమర్శించింది. కొన్ని రకాల వస్తువులపై కస్టమ్ డ్యూటీని తగ్గిస్తున్నట్లు చెబుతూనే.. కేంద్రం తన సెస్‌లను పెంచుకుందని ఆరోపించింది. ఇలాంటి చర్యల వల్ల రాష్ట్రాలకు న్యాయబద్ధంగా రావాల్సిన పన్నుల వాటా తగ్గిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తంచేసింది.

**సమాఖ్య సూత్రాలకు విఘాతం**

కేంద్ర సౌజన్య పథకాల(సీఎస్ఎస్)ల కింద 2024-25లో కేటాయించిన రూ.4,15,356 కోట్ల కంటే ఈసారి బడ్జెట్‌లో 35.5% నిధులను పెంచి, రూ.5,41,850 కోట్లను కేటాయించడమంటే ఆర్థిక సమాఖ్య సూత్రాలను కేంద్రం తుంగలో తొక్కినట్లయిందని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడింది. సీఎస్ఎస్‌లను అమలు చేసుకోవడంపై రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి ఇవ్వాలంటూ పదేపదే విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, ఈ నిధులను పెంచి, కేంద్రంపై రాష్ట్రాలు ఆధారపడేటట్లు చేస్తోందని విమర్శించింది.

**అంతా వివక్ష**

ఈసారి కేంద్ర బడ్జెట్‌లో బిహార్ రాష్ట్రానికి వివిధ పథకాల కింద అధిక నిధులను కేటాయించిందని, రెవెన్యూ మిగులుతో ఉండి.. కొన్నేళ్లుగా తక్కువ ద్రవ్యలోటును నమోదు చేసుకుంటున్న తెలంగాణను మాత్రం పట్టించుకోలేదని రాష్ట్ర సర్కారు దుయ్యబట్టింది. ఆర్థిక వనరులను అత్యంత సామర్థ్యంతో వినియోగించుకుంటున్న తెలంగాణను ఈ బడ్జెట్‌లో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించింది. వివక్ష పూరిత విధానం రాష్ట్ర ప్రగతిశీల ప్రయత్నాలు, విజయాలను కుంగదీస్తాయని ఆక్షేపించింది. ఈ చర్య తెలంగాణకే కాకుండా దేశ అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని స్పష్టం చేసింది. సాగునీటి ప్రాజెక్టులకు, నీటి సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని పేర్కొంది. అయినా.. రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం ఎలాంటి నిధులను కేటాయించలేదని విమర్శించింది. ప్రాజెక్టుల విషయంలో రాష్ట్రానికి ఊతమివ్వకపోగా... నీటి యాజమాన్య చర్యలను నిర్లక్ష్యం చేసిందంటూ మండిపడింది.

**వరంగల్ ఎయిర్‌పోర్టుకు ఊతమేదీ?**

కేంద్ర బడ్జెట్‌లో బిహార్‌లో కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధికి నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రంలోని వరంగల్ విమానాశ్రయాభివృద్ధికి నిధులు కేటాయించకుండా విస్మరించిందని రేవంత్ సర్కారు ఆరోపించింది. హైదరాబాద్‌లో ఉన్న ఒకే ఒక ప్రధాన విమానాశ్రయంపై ప్రయాణికుల భారం పెరిగిందని, కనీసం వరంగల్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తే.. ఈ భారం కాస్త తగ్గేదని అభిప్రాయపడింది. వరంగల్ ఎయిర్‌పోర్టుకు నిధులు కేటాయిస్తే.. రాష్ట్రాభివృద్ధికి దోహదపడేదని పేర్కొంది. రాష్ట్రంలోని కృత్రిమ మేధ(ఏఐ) ఎక్సలెన్స్ కేంద్రాలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఎన్‌వీడియా, ఇంటెల్, అడోబ్ వంటి అంతర్జాతీయ సంస్థలతో రాష్ట్ర ఏఐ మిషన్(టీ-ఎయిమ్) భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకుని, దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా రాణిస్తుందని వివరించింది. గతంలో కేంద్రం ప్రకటించిన 3 ఎక్సలెన్స్ కేంద్రాలకు నిధులు కేటాయించకుండా రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించింది. ఉపాధి హామీ పథకంలో రాష్ట్ర ప్రస్తావనే లేదని ఆక్షేపించింది. బడ్జెట్‌లో ఈ పథకానికి కేటాయించిన రూ.86,000 కోట్లు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25)లో కేటాయించిన రూ.89,263 కోట్ల కంటే చాలా తక్కువ అని విమర్శించింది. బడ్జెట్‌లో పేదలు, యువత, రైతులు, మహిళల సంక్షేమాన్ని ప్రస్తావించిన కేంద్రం.. వారిని ప్రోత్సహించే ఎలాంటి కార్యక్రమాలను నిర్దేశించలేదని తెలిపింది.

**రూ.1.63 లక్షల కోట్లు అడిగితే..**

బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని, గతంలో కంటే 12% పన్ను ఆదాయం పెరిగినా.. రాష్ట్రంపై చిన్నచూపుతో వ్యవహరించిందని, దీనికి రాజకీయ విభేదాలే కారణమని విమర్శించింది. బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చినా.. తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆరోపించింది. బిహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యమివ్వడం కక్ష సాధింపు కాదా? అని ఆక్షేపించింది. తెలంగాణకు వివిధ ప్రాజెక్టులకు గాను రూ.1.63 లక్షల కోట్ల సాయం అవసరమని పలుమార్లు విజ్ఞప్తులు చేసినా.. రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించింది. తలసరి ఆదాయం, వృద్ధిలో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ బడ్జెట్‌లో మొండిచేయి చూపారంటూ మండిపడింది.

# 55.85% బీసీలు!

మొదటి పేజీ తరువాయి...

దాని ప్రకారం 2014లో బీసీలు 51శాతం, ఓసీలు 21, ఎస్సీలు 18, ఎస్టీలు 10 శాతం ఉన్నట్టు తేలింది. కానీ, ఈ సర్వేను అధికారికంగా విడుదల చేయలేదు. మళ్లీ 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇటీవల సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో కులం, మతం సహా అన్ని వివరాలను సేకరించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో ఎంతమేర రిజర్వేషన్లను కల్పించాలనే అంశంపై ప్రభుత్వం ఈ సర్వేను వినియోగించుకోనుంది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ల ఖరారు కోసం సర్కారు బీసీ కమిషన్‌తో పాటు, ప్రత్యేక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసింది. ప్రత్యేక కమిషన్ కూడా బీసీల రిజర్వేషన్లపై లోతుగా అధ్యయనం చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిసింది. సర్వే వివరాలు, ప్రత్యేక కమిషన్ సూచనలను పరిగణనలోకి తీసుకొని.. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై సర్కారు నిర్ణయం తీసుకోనుంది.

**మంత్రులతో సీఎం భేటీ..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం అందుబాటులో ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్లో భేటీ అయ్యారు. బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై చర్చించారు. సమావేశం అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ మీడియాతో మాట్లాడారు. పొన్నం మాట్లాడుతూ.. సమగ్ర కుటుంబ సర్వే, బీసీ కులగణనపై శాసనసభలో తీర్మానం చేసి, ప్రక్రియను పూర్తి చేశామని చెప్పారు. కులగణన కార్యరూపం దాల్చే అంశంపై సీఎం చర్చించారని తెలిపారు. దీంతోపాటు ఎస్సీ వర్గీకరణపై సబ్‌కమిటీ తీసుకున్న నిర్ణయాలపైనా చర్చించామన్నారు. ఈ నెల 5న సబ్ కమిటీ ఇచ్చిన నివేదికను క్యాబినెట్ ముందు పెడుతున్నారని, అదే రోజు శాసనసభలో చర్చించి ప్రజాస్వామ్య యుతంగా ముందుకు తీసుకెళతామని చెప్పారు.

**వర్గీకరణపై త్వరలో నివేదిక: రాజనర్సింహ**

సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. దీనిపై ఇప్పటికే సానుకూలంగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం వేశారన్నారు. ఉపసంఘం సూచన మేరకు ఏకసభ్య కమిషన్‌ను నియమించామని.. ఈ కమిషన్ త్వరలో నివేదిక ఇవ్వబోతోందని తెలిపారు. దానిపై మంత్రివర్గంలో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడతామని చెప్పారు.

# బడ్జెట్‌లో పైసా విదల్చని కేంద్రం..

మొదటి పేజీ తరువాయి...

ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు మధ్య నిర్మించే 10 గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లకు రూ.45 వేల కోట్లు అవసరమని వివరించినా కేంద్రం పైసా విదల్చలేదు. హైదరాబాద్‌తో పాటు సమీప 27 మున్సిపాలిటీల్లో 7,444 కి.మీ. మేర సీవరేజీ నెట్‌వర్క్ అభివృద్ధికి 'సమీకృత మురుగు నీటి మాస్టర్ ప్లాన్' (సీఎస్ఎంపీ) రూపొందించామని, రూ.17,212 కోట్లు ఇవ్వాలని, వరంగల్‌లో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ అభివృద్ధికి రూ.4,170 కోట్లు కావాలని ప్రతిపాదించినా కేంద్రం పక్కనపెట్టింది. ఏపీలోని బందరు పోర్టు నుంచి హైదరాబాద్ డ్రై పోర్టు వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి రూ.17 వేల కోట్లు కోరినా పట్టించుకోలేదు. తెలుగు రాష్ట్రాలను కలిపే ఇంతటి ప్రాధాన్యమైన హైవేను విస్మరించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. 'వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి' కింద 9 పాత ఉమ్మడి జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,350 కోట్లను ఇవ్వాలని అడిగినా కేంద్రం పెడచెవిన పెట్టింది. ఐఐటీ, ఐఐఎం, జిల్లాకు ఒక నవోదయ విద్యాలయం, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లను ప్రతి బడ్జెట్ సందర్భంగా కోరుతున్నా ఈసారీ నిరాశే మిగిలింది. కరీంనగర్, జనగామ జిల్లాల్లో లెదర్ పార్కులు, హైదరాబాద్- విజయవాడ మధ్య పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం, హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు తుది అనుమతుల మంజూరునూ విస్మరించారు. విభజన చట్టం ప్రకారం కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని, బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అడిగినా కేంద్ర ప్రభుత్వం శీతకన్ను వహించింది. 15వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి సిఫారసు చేసిన రూ.2,233 కోట్లను కేటాయించాలని అడిగినా పట్టించుకోలేదు. హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్(ఎన్ఐడీ), జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం(ఐఐహెచ్‌టీ) మంజూరును కోరినా స్పందించలేదు. గిరిజన రైతులకు నిరంతరం సాగు నీటిని అందించేందుకు వీలుగా 'పీఎం కుసుమ్' పథకం కింద లక్ష సౌర పంపులు కేటాయించాలని కోరింది. కాగా, తెలంగాణకు గ్రాంట్ల కింద రూ.1,63,559 కోట్లను కేటాయించాలని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. అయినా, కేంద్రం చిన్నచూపు చూసిందని, పక్షపాత వైఖరికి ఇది నిదర్శనమని ప్రభుత్వ పెద్దలు, అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఫోర్త్ సిటీకి నిధులొస్తాయా?**

నగరాలను వృద్ధి కేంద్రాలుగా (గ్రోత్ హబ్స్) అభివృద్ధి చేసేందుకు 'అర్బన్ చాలెంజ్ ఫండ్' కింద తాజా బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల రూ.లక్ష కోట్లను కేటాయించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ శివారులో ఫోర్త్ సిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికి కనీసం అర్బన్ చాలెంజ్ ఫండ్ కిందనైనా నిధులొస్తాయని ఆశలు రేగుతున్నాయి. మూలధన వ్యయం, సంస్కరణలకు ప్రోత్సాహకాల స్కీమ్ కింద కేంద్రం బడ్జెట్‌లో రూ.1,50,000 కోట్లను కేటాయించింది. దీనికింద రాష్ట్రాలకు 50 ఏళ్ల కాల వ్యవధితో వడ్డీ లేని రుణాలను అందిస్తుంది. ఇందులో ఏమైనా సహకారం లభిస్తుందేమోనని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తోంది.

# తీరని అన్యాయం

మొదటి పేజీ తరువాయి...

పలుమార్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సహా కేంద్ర మంత్రులను కలిసి రూ.1.63 వేల కోట్ల సహాయం కోసం అడిగారని తెలిపారు. మెట్రో-2 ప్రాజెక్టు 76.4 కిలోమీటర్ల విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17.212 కోట్లు కేటాయించాలని కోరగా రూపాయి కూడా ఇవ్వలేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు CSMP కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా అన్యాయం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ నది హైదరాబాద్‌లో 55 కి. మీ ప్రవహిస్తోందని చెప్పారు. మురుగు కూపంగా మారిన ఈ నది పునరుజ్జీవం కోసం రూ.4 వేల కోట్లు అడిగితే కేంద్రం నిరాశ పరిచిందని మండిపడ్డారు. బీజేపీ దృష్టిలో మాత్రం దేశమంటే ఎన్నికలు జరుగబోయే రాష్ట్రాలు మాత్రమే అని చెప్పారు. సమాఖ్య స్ఫూర్తిని విస్మరిస్తూ.. ప్రతి బడ్జెట్‌లోనూ ఇదే ధోరణిని అవలంభిస్తున్నారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఈసారి బీహార్‌పై వరాల జల్లు కురిపించారన్నారు. పెద్దన్నలా అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన నైతిక బాధ్యతను విస్మరించి.. కొన్ని రాష్ట్రాలపైనే ప్రేమను చూపిస్తురని విమర్శించారు. తలసరి ఆదాయం, వృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణకు మొండిచేయి చూపారని మండిపడ్డారు. రాష్ట్రానికి ఐఐటీ, ఐఐఎం, ఐఐఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్‌ను కేటాయించాలని కోరినా పట్టించుకోలేదని చెప్పారు. కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరినా రూపాయి ఇవ్వలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరినా విస్మరించారని చెప్పారు. పునర్విభజన చట్టంలో హామీ ఇచ్చిన ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఊసే లేదని అన్నారు. తెలంగాణలో రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరినా పట్టించుదని చెప్పారు. గిరిజన యూనివర్సిటీకి మద్దతు ఇవ్వలేదని మండిపడ్డారు. గోదావరి-మూసీ అనుసంధానం ప్రస్తావనే లేదన్నారు. MGNREGA పథకం అమల్లో వెసులు ఇవ్వాలని కోరినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దేశమంటే కొన్ని రాష్ట్రాలేనా..

మొదటి పేజీ తరువాయి...

ఏడాది కాలంలో 30 సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లారని.. ఏం సాధించారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**తెలంగాణకు అన్యాయం..** బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని అన్నారు. సంకీర్ణ యుగంలో, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు స్థానిక పార్టీల మద్దతు కీలకం అయ్యే రోజొకటి వస్తుందని కేసీఆర్ ఎప్పుడూ చెప్పేవారని తెలిపారు. కేంద్రానికి మద్దతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్‌లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందిందని తెలిపారు.

**ఎంపీలు ఏం చేస్తున్నారు..**

ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్‌లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారన్నారు. బిహార్‌లో మఖాన బోర్డు ఏర్పాటు, మిథిలాంచల్‌లో వెస్టర్న్ కోసి కెనాల్, ఐఐటీ పాట్నా విస్తరణ, బిహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. కానీ, నమ్మి 16 సీట్లలో కాంగ్రెస్, బీజేపీలను గెలిపిస్తే, ఇద్దరూ కలిసి తెలంగాణకు మొండి చెయ్యి ఇచ్చారంటూ విరుచుకుపడ్డారు.

8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. కేంద్రం ఇతర రాష్ట్రాలకు కేటాయింపులు చేయడం సంతోషమని.. ఇందులో తమకు ఎలాంటి బాధ లేదన్నారు. కానీ తెలంగాణ పరిస్థితి ఏమిటో కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు చెప్పాలన్నారు.



**గళం మీద కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
ఖుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, ఫిబ్రవరి 2, 2025




### సహకార సంఘాలు ఎరువుల విక్రయం లో

## నిబంధనలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



జగిత్యాల పిబ్రవరి 01(ప్రజాకలం జిల్లా ప్రతినిధి): సహకార సంఘాలు ఎరువుల విక్రయం లో నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు శనివారం రోజు కథలాపూర్ మండలం భూషణ్రావుపేట గ్రామం మరియు రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తనిఖీ చేసినారు. కథలాపూరు మండలాల్లోని భూషణరావుపేట మరియు రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లను తనిఖీ చేసి పలు రికార్డులను, లైసెన్స్, బిల్ బుక్ లను రిజిస్టర్లను క్షుణ్ణంగా కలెక్టర్ పరిశీలించారు. అలాగే గత సంవత్సర ప్రస్తుత సంవత్సర సబ్సిడీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘాల పరిధి ఎరువుల విక్రయాల ను కలెక్టర్ పరిశీలించి. ఎరువుల విక్రయం విషయం లో సంఘాలు నియమ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘాల కార్యదర్శుల కు మండల వ్యవసాయ అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి సిహెచ్ఓ మనోజ్ కుమార్ ఎమ్మార్వో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 1 (ప్రజా కలం)మార్కండేయ జయంతిని పురస్కరించుకొని మెట్ పల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘ కార్యవర్గం, వార్డు సంఘాల అధ్యక్షులు కుల బాంధవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ధ్యానపల్లి రాజారాం, సాంబార్ ప్రభాకర్, బిమానాతి సత్యనారాయణ, సంకు ఆనంద్, బేతు భాస్కర్, అన్నం నాగరాజు, గుంటుక గౌతమ్, వడ్డేపల్లి చిన్నయ్య, చేన్న గంగారం,గురుడు హనుమాన్లు, నడికుట్ల సత్యనారాయణ, వాసాల నరేశ్, లక్ష్మణ్, శ్రీను అంజయ్య,విజేందర్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు షాకీర్ సిద్ధికి కి సన్మానం..



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 1 (ప్రజా కలం)కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షాకీర్ సిద్ధికి 12వ వార్డు అయ్యప్ప టెంపుల్, రబ్బానీ పుర కాలని వాసులు ఘనంగా సన్మానించారు. కెనాల్ కట్టపై సీసీ రోడ్డు లేకపోవడంతో కాలని వాసులకు, వ్యవసాయ పనులకు వెళ్లే వ్యవసాయదారులకు వర్షాకాలంలో నీరు నిలిచి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ కెనాల్ కట్టపై అయ్యప్ప దేవాలయం నుండి రబ్బానీ పుర వరకు ఒక కోటి పదకొండు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయించిన సందర్భంగా షాకీర్ సిద్ధికిని సన్మానించినట్లు కాలని వాసుల తెలిపారు. తమ కాలనీ సిసి రోడ్డు కోసం నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, ఉపేందర్, ఉప్పుల గంగాధర్, మక్కల పెద్ద రాజయ్య, చందు, రాము, లక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు - మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ**

**- ఇంటర్ పరీక్షల కోసం 23 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

**- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**

పెద్దపల్లి,ఫిబ్రవరి 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు,ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు 33 పరీక్ష కేంద్రాలలో జరిగే విధంగా ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని,అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం



పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని,ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,ఆర్టీసీ, విద్యుత్,పంచాయతీ, మునిసిపల్,పోస్టల్,ట్రెజరీ,సంబంధిత ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండండి

**- సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు**



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 1 (ప్రజా కలం) పట్టణంలో జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి చదువులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖారాలకు వెళ్లలాని సూచించారు. విద్యార్థులు సరైన లక్ష్యాలను నిర్దేశించుకుని ఒక ప్రణాళిక బద్ధంగా చదివితే విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్తారని తెలిపారు. డ్రగ్స్ అనేవారికి, కొనేవారికి, వాడేవారికి శిక్షలు కఠినంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి నేరాలకు పాల్పడకూడదని ఒకవేళ నేరాలకు పాల్పడితే ఉద్యోగాలు రావని సూచించారు. పలువురు న్యాయవాదులు వివిధ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీస్ అధికారులకు మరియు న్యాయవాదులకు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు శంకర్ రెడ్డి న్యాయవాది అందజేసిన వివేకానందుని బుక్స్ ను జడ్జి అందజేశారు. ఉత్తమ పోలీస్ సేవ పథకం అవార్డు అందుకున్న సిఐ నిర్ణయం రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న ప్రిన్సిపల్ ని రాష్ట్రస్థాయి నాలుగవ ర్యాంకు సాధించిన ఇంటర్మీడియట్ విద్యార్థి గాయత్రి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, సెక్రెటరీ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, సీఐ నిరంజన్ రెడ్డి, న్యాయవాదులు వెంకట నరసయ్య, వెంకటస్వామి, ఉజ్జల శ్రీనివాస్, ఆకుల ప్రవీణ్, వంగ వేణు, శంకర్ రెడ్డి, శేఖర్, ఆకుల మానస, శ్రీలేఖ ,నరసయ్య, రాజేందర్, సుధాకర్ ఎస్సై కిరణ్ పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్ యజమానులకు షోకాజ్ నోటీసులు

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 1 (ప్రజా కలం ప్రతినిధి )

నిబంధనకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఏర్దండి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీనివాస ఫర్టిలైజర్. భర్తీ పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న వసుద ఫర్టిలైజర్ షాప్ యజమాలకు షోకస్ నోటీసులు జారీ చేసినట్లు. లైసెన్స్ రద్దు పరచడానికి నివేదిక కోరుట్ల సహాయ సంచాలకులకు పంపినట్లు ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బిల్లు బుక్కులు. స్టాక్ రికార్డులు. ఈపాస్ యంత్రాల ద్వారా ఎంతమందికి ఎరువులను అందజేశారు వాటన్నిటినీ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎర్థండి ఫర్టిలైజర్ షాపులో ఒకే వ్యక్తిపై అధిక యూరియా బస్తాలు అమ్మడంతో షోకాజ్ నోటీస్



జారీ చేయడం జరిగిందన్నారు. బర్తి పూర్ ఫర్టిలైజర్ షాప్ లో ఎఫ్ సి ఓ ప్రకారం రికార్డు లేనందున షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. మండలంలో ఉన్న ఫర్టిలైజర్ షాప్ దుకాణాల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఈపాస్ యంత్రాల ద్వారానే కొనుగోలు జరపాలని సూచించారు. ఫర్టిలైజర్ షాపులలో అధిక ధరలకు విక్రయించిన. నిబంధనలను వ్యతిరేకిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

## రవాణా శాఖ కర్యాలయానికి స్థలం కేటాయించాలి

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి రవాణా శాఖాధికారుల వినతి**

జగిత్యాల ఫిబ్రవరి 01 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :జగిత్యాల జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి స్థలం కేటాయించాలని జిల్లా రవాణా శాఖ అధికారులు, ఆర్ టీ ఏ సభ్యులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని ఆయన నివాసం ఇందిరా భవన్ లోజిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ , ఎం వి ఐ లు రామారావు, అభిలాష్, ప్రమీల,ఆర్టిఏ సభ్యులు కమటాల శ్రీనివాస్ లు కలిశారు. ప్రస్తుతమున్న కార్యాలయ స్థలము జిల్లా కేంద్రానికి దూరం కావడమే కాకుండా పూర్తి అరకొర వసతులతో ఉందని గతంలో కార్యాలయానికి కేటాయించిన స్థలము వరద కాలువను ఆనుకొని ఉండడంతో కార్యాలయానికి వివిధ అవసరాలతో విచ్చేసే వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందనిఎమ్మెల్సీకి వివరించారు.



ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇట్టి విషయమై పూర్తిస్థాయిలో ఆలోచించి ప్రజలకు అందుబాటు లో ఉండి భావి తరాలకు ఉపయోగం పడే విధంగా స్థలాన్ని కేటాయించాల నిజీవన్ రెడ్డిని కోరామని ఆర్టీఏ సభ్యులు శ్రీనివాస్ చెప్పారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్యాలయ స్థల సేకరణ కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని కమటాల శ్రీనివాస్ వివరించారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో ప్రయివేట్ బస్ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు మాదాడి సుధాకర్ రావు, శ్రీనివాస్, తదితరులున్నారు.

## ఆహార పదార్థాలు వేడిగా ఉన్నప్పుడే వడ్డించాలి

**- మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 1 (ప్రజా కలం)ఆహార పదార్థాలు వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు వడ్డించాలని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ సూచించారు.



శనివారం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్1 మేడిపల్లి విలేజ్ స్కూల్లో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ డైట్ మెనూ,వంటగది, స్టోర్ రూమ్స్, టాయిలెట్స్, బెడ్రూమ్స్, క్లాస్ రూమ్స్, స్టాఫ్ మెంటెనెన్స్ పరిశీలించారు. వండిన వంటలను పరిశీలించి స్టూడెంట్ కు వడ్డించడం అనంతరం స్టూడెంట్స్ తో కలిపి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, అనిల్, జుబేర్, షకీల్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 1 (ప్రజా కలం)మెట్ పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్స్ యూనియన్ సభ్యుడు శ్రీరామ్ సాగర్ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో సంఘం సభ్యుడిగా సంఘం తరపున ఆయన భార్యకు పదిహేను వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఏశమేని గణేశ్, ఉపాధ్యక్షులు జనగాం రమేశ్, బిజనపెల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి చౌదరి శివ, కోశాధికారి మాతంగి శ్రావణ్, సహాయ కార్యదర్శి కాత వినయ్, డప్పు శ్రీను, రైటర్ అంకమల్ల మహేశ్, మొండెద్దుల అనిల్, మారంపల్లి రాజశేఖర్, ఎరుబోతుల రాజు, కాతా వినయ్, భజరంగ్ తాడస్, నక్క అజయ్ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్దపల్లి,ఫిబ్రవరి 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వర్క్ ఇన్స్పెక్టర్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ వారు రూపొందించిన 2025 క్యాలెండర్‌ను శనివారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం,తెలంగాణ రాష్ట్ర వర్క్ ఇన్స్పెక్టర్స్ ఆర్గనేజింగ్ కార్యదర్శి బండి అనిల్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ సురేందర్,కంప్యూటర్ ఆపరేటర్ వంశీ,మధుకర్ తోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్

**- ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ ప్రవీణ్ కుమార్**



పెద్దపల్లి,ఫిబ్రవరి 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి )నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. పట్టణం లోని ఫారెన్ స్ట్రీట్ లో సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఆరు గంటలకు పోలీస్ అధికారులు 50 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెన్ స్ట్రీట్ లోని పలు ఇళ్లను తనిఖీ చేసి,సరైన పత్రాలు లేనటువంటి 50 బైకులతో పాటు 4కార్లు,6 ఆటోలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల రక్షణ,భద్రత పోలీసుల బాధ్యత అని,ఈ వార్డుల్లో కొత్త వ్యక్తులు నేరస్తులు,షెల్టర్ తీసుకొని ఉంటే వెంటనే సమాచారం అందించాలన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరగాళ్ల ఫోన్ కాల్స్,మెస్సేజ్,వాట్సాప్ కాల్స్‌లకు స్పందించరాదన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్,సీటు బెల్టు విధిగా ధరించాలన్నారు. వీధుల్లో స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల వల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. ఒక సీసీ కెమెరా100 మంది పోలీసులతో సమానం అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు వార్డు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో ఎస్సై లు లక్ష్మణ్ రావు,బుద్దె మల్లేష్,లక్ష్మణ్,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాకలం
శనివారం, ఫిబ్రవరి 1, 2025

# సంస్కరణా? సంఘర్షణా?

భావజాల ప్రేరణతో వ్యవహరించే భారతీయ జనతా పార్టీ మన సంవిధానం నిర్దేశించిన పై మాటల (అధికరణ 44) పట్ల చిత్తశుద్ధి చూపుతుందా? ఉమ్మడి పౌరస్మృతి అనే మాటలకు మాత్రం బాగా ప్రాధాన్యమిస్తుంది. ఇది అర్థం చేసుకోదగిన విషయమే. అయితే ఆ అధికరణలోని 'పౌరులు', 'దేశ వ్యాప్తంగా' అనే మాటలను మనం ఉపేక్షించకూడదు. మన సువిశాల భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా సరే నివసించే లేదా స్థిరపడే హక్కు ప్రతి పౌరునికీ ఉన్నదని, సకల ప్రదేశాలలోను సమస్త పౌరులకూ ఉమ్మడి పౌరస్మృతినే వర్తింపచేయాలన్నది మన రాజ్యాంగ సంకల్పం. అధికరణ 44 ఉద్దేశం అదే. ఎక్కడైనా సరే నివసించి లేదా స్థిరపడి ఒక పౌరస్మృతి లబ్ధిని పొందే హక్కు సమస్త పౌరులకు లభించేందుకు భారత రాజ్య వ్యవస్థ బాధ్యత. పార్లమెంటు చాల వరకు ఈ బాధ్యతను నిర్వహించింది. భారత పౌరులు అందరూ ఒకే కాంట్రాక్టుల చట్టం (లా ఆఫ్ కాంట్రాక్ట్స్ – చట్ట ప్రకారం ఒక ఒప్పందం ఆమోదయోగ్యం కావాలంటే ఆ ఒప్పందం పాటించవలసిన నియమ నిబంధనలను కాంట్రాక్టుల చట్టం నిర్దేశించింది. ఈ నియమ నిబంధనలను పాటించని ఒప్పందాలు చెల్లుబాటు కావు), ఒకే కాల దోష పరిమితి శాసనం (లా ఆఫ్ లిమిటేషన్), ఏ సివిల్ న్యాయస్థానంలోనైనా ఒకే విధమైన విచారణ ప్రక్రియ, పౌరుని సాంఘిక (నేర వ్యవహారాలతో సంబంధం లేని) విషయాలన్నిటికీ ఒకే విధమైన పౌర స్మృతిని అమలుపరచడం ప్రభుత్వ కర్తవ్యం. వివాహం, విడాకులు, వారసత్వం మొదలైన సాంఘిక వ్యవహారాలకు సంబంధించి చట్టాలు తీసుకొచ్చే బాధ్యత, అధికారాలు పార్లమెంటుకు ఉన్నాయి. అయితే ఉత్తరాఖండ్ రాష్ట్రం వివాహం, విడాకులు, వారసత్వం, వారసత్వ సంక్రమణ వ్యవహారాలపై చట్టాన్ని తీసుకువచ్చే ఈ బృహత్తర బాధ్యతను స్వయంగా నిర్వహించడం ఒక దుస్సాహసమే. ఉత్తరాఖండ్ ఈ చట్టాన్ని భారతదేశ పౌరులు అందరికీ వర్తింపచేయగలుగుతుందా? ఇందుకు ఆ రాష్ట్రానికి అధికారాలు ఉన్నాయా? ఉత్తరాఖండ్ రాష్ట్రంలో పుట్టిన పౌరుల విషయాన్ని తీసుకున్నా వారు ఉత్తరాఖండ్‌లో నివసించుతున్నంతవరకు మాత్రమే ఆ చట్టాన్ని వర్తింపచేయడం సాధ్యమవుతుంది. ఆ చట్టాన్ని ఇష్టపడని ఏ వ్యక్తి అయినా సరే ఉత్తరాఖండ్ నుంచి వెళ్లిపోయి వేరే ప్రాంతంలో స్థిరపడడం ద్వారా ఆ చట్టం నుంచి స్వేచ్ఛ పొందుతాడు. ఉత్తరాఖండ్‌లో నివసించేఒక పురుషుడు, ఒక మహిళ ఆ రాష్ట్రం వెలుపల సంప్రదాయ బద్ధంగా వివాహం చేసుకోగలుగుతారు. వారు ఉత్తరాఖండ్ నుంచి వెళ్లిపోకుండా, వివాహం చేసుకోకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆపలేదు. మరో విషయాన్ని కూడా మనం గమనంలోకి తీసుకోవాలి. ఉత్తరాఖండ్‌లో జన్మించిన వ్యక్తికి దేశవ్యాప్తంగా తన చట్టం అందుబాటులో ఉంచడం గానీ, వర్తింపచేయడం గానీ చేయలేదు. ఉత్తరాఖండ్లో పుట్టి, వేరే రాష్ట్రంలో నివసిస్తున్న వ్యక్తి అక్కడ వారిని వివాహం చేసుకుని, వేరే వారి పిల్లలను దత్తత తీసుకున్నా, తన వీలునామాను అక్కడ రిజిస్టర్ చేయించినా వాటికి వర్తింపచేయదగిన శాసనం (అప్లికబుల్ లా) ఏది అనే ప్రశ్న తలెత్తుతుంది. ఉత్తరాఖండ్ చట్టం అమల్లో ఉన్న పార్లమెంటరీ చట్టంతో సంఘర్షిస్తే పార్లమెంటరీ చట్టమే చెల్లుబాటు అవుతుంది. ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉమ్మడి పౌరస్మృతిని తీసుకువచ్చినా దాని వెనుక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉన్నదనేది స్పష్టం. ఎవరూ కొట్టివేయలేని వాస్తవమిది. ఉమ్మడి పౌరస్మృతిపై ప్రజల ప్రతిస్పందనలను తెలుసుకునేందుకే ఆ చట్టాన్ని తీసుకువచ్చేలా ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని మోదీ సర్కార్ ప్రోత్సహించిందన్నది స్పష్టాతి స్పష్టం. ఊహించిన విధంగానే ఉత్తరాఖండ్ చట్టం ఒక తీవ్ర చర్చను పురిగొల్పింది. ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్ -యూసీసీ) పై భావనను పరిశీలించేందుకు సమర్థమైన అధికారాలు ఉన్న రాజ్యాంగ సంస్థ లా కమిషన్. 19వ లా కమిషన్ ఆగస్టు 31, 2018న తన నివేదికలో ఇలా అభిప్రాయపడింది : 'యూసీసీని సమకూర్చే చట్టాలను కాక వివక్షను పాటించే, ప్రోత్సహించే చట్టాలను ప్రధానంగా పరిశీలిస్తుంది. ఉమ్మడి పౌరస్మృతి అనేది ప్రస్తుత దశలో తప్పనిసరి కాదు, వాంఛనీయమూ కాదు'. మొత్తం మీద ఉత్తరాఖండ్ ప్రభుత్వ లక్ష్యం సమాజ జీవితంలో మారుతున్న విలువలు ఆచారాలు, కట్టుబాట్లకు అనుగుణంగా ప్రగతిశీల, ఉదారవాద చట్టాన్ని తీసుకురావడం కాదని విశదమవుతుంది. కేంద్ర హోం మంత్రి మాటల్లో చెప్పాలంటే 'తిరోగామి మతచట్టాల (పర్సనల్ లాస్)ను తొలగించడమే'నని చెప్పి తీరాలి. మరింత స్పష్టంగా చెప్పాలంటే అధిక సంఖ్యాక వాదాన్ని (మెజారిటేరియనిజం) దృఢంగా ప్రకటించడమే. ఉత్తరాఖండ్ చట్టంలో మూడు భాగాలు ఉన్నాయి. మొదటి భాగం (సెక్షన్లు 4 నుంచి 48 దాకా) 'వివాహం', 'విడాకులు'కు సంబంధించినదిబీ రెండో భాగం (సెక్షన్లు 49 నుంచి 377 దాకా) 'వారసత్వం'కు సంబంధించినదిబీ మూడో భాగం (సెక్షన్లు 378 నుంచి 389 దాకా) 'సహజీవన సంబంధాలు'కు సంబంధించినదిబీ నాల్గవ భాగం ఇతర అంశాలకు సంబంధించిన వివిధ నిబంధనలు. మొదటి భాగంలోని కొన్ని నిబంధనలు స్వాగతింపదగినవి. మారు మనువు, బహు భార్యాత్వాన్ని నిషేధించారు. వివాహ అర్హత వయసు యువతులకు 18, యువకులకు 21 సంవత్సరాలుగా నిర్ణయించారు. వివాహాన్ని తప్పనిసరిగా రిజిస్టర్ చేయించాలి. కొన్ని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమైనవి. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో నివసిస్తున్న లేదా వేరే రాష్ట్రంలో జీవిస్తున్న 'రెసిడెంట్ ' (వాస్తవ్యుడు)కు ఈ చట్టం వర్తిస్తుంది. 'వాస్తవ్యుడు'కు చాలా విస్తృత నిర్వచనమిచ్చారు : (1) ఉత్తరాఖండ్‌లో పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వ శాశ్వత ఉద్యోగిబీ (2) 'కేంద్ర ప్రభుత్వం' అమలుపరుస్తున్న ఏదైనా పథకం లబ్ధిదారు'. ఈ చట్టం ఉత్తరాఖండ్ 'ప్రాదేశిక అధికార పరిధి' (టెర్రిటోరియల్ జ్యూరిస్‌డిక్షన్) ఉల్లంఘించింది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనలు చర్చనీయాంశాలు. ఉదాహరణకు విడాకులకు సంబంధించిన నిబంధనలు. కొన్ని నిబంధనలు యథా పూర్వస్థితిని సమర్థించేవి. ఒక వ్యక్తి పురుషుడు లేదా మహిళ కావచ్చు. 'వివాహం' అనేది పురుషుడు, మహిళ మధ్య జరగాలి. ఇటువంటి వివాహమే ధర్మ విహితమైనది. కొన్ని నిబంధనలు తిరోగమనపూర్వకమైనవి. కాలానికి అనుగుణంగా లేనివి. కాల దోషం పట్టిన 'దాంపత్య హక్కుల పునఃస్థాపన' (రెస్టిట్యూషన్ ఆఫ్ కాంజుగల్ రైట్స్) యథాతథంగా ఉంచారు. మూడవ భాగం 'సహజీవన సంబంధాలు' గురించి విపులంగా ప్రస్తావించింది. ఇది తిరోగామి పూర్వకమైనదే కాక, రాజ్యాంగ విరుద్ధమైనది కూడా ఇది ఉత్తరాఖండ్ 'వెలుపల' నివసిస్తున్న ఉత్తరాఖండ్ 'వాస్తవ్యులు'కు కూడా వర్తిస్తుందని ఆ చట్టం పేర్కొంది. విరోదాభాసకు ఇదొక స్పష్టమైన ఉదాహరణ. మూడో భాగం అంతా వ్యక్తిగత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, గోప్యత, ఏకాంత హక్కుపై ఎటువంటి మినహాయింపులు లేని దాడి అని చెప్పి తీరాలి. పూర్తిగా రాజ్యంగ విరుద్ధం కనుక ఈ భాగాన్ని పూర్తిగా కొట్టివేయాలి. మూడో భాగంలోని నిబంధనలు (15 నుంచి 19 దాకా) మరింత ఘోరమైనవి. నమ్మండి, నమ్మకపోండి సహజీవనంలో ఉన్న భాగస్వాములకు విధులు, హక్కులను అవి నిర్దేశించాయి! రెండో భాగం 'వారసత్వం'కు సంబంధించినది. ఈ భాగాన్ని మరింత లోతుగా, నిశితంగా విశ్లేషించవలసిన అవసరమున్నది. 'వీలునామా లేని వారసత్వం' విషయంలో 'హిందూ వారసత్వ చట్టం%–%1956'లోని నిబంధనలను స్వల్ప మార్పులతో ఈ చట్టంలో చేర్చారు. అయితే ఇతర మతాల వారికి చెందిన వారసత్వ చట్టాలలోని సకల నిబంధనలను పూర్తిగా మినహాయించారు. ఈ చట్టం సంపద' (ఎస్టేట్)ను నిర్వచించింది. సమష్టి దాయాదిత్వాన్ని గుర్తించినట్టు కనిపిస్తుంది. దీన్నిబట్టి ఉత్తరాఖండ్ చట్టం పూర్తిగా హిందూ మతస్థుల ఆచారాలకు అనుగుణంగా ఉందని అర్థమవుతుంది. 'వీలునామా ప్రకారం వారసత్వ సంక్రమణ'కు సంబంధించి భారతీయ వారసత్వ చట్టం%–%1925లోని నిబంధనలకు కోర్టుల భాష్యాలను అంగీకరించి, కొత్త చట్టంలో చేర్చారు. ఉత్తరాఖండ్ వెలుపల నివసిస్తున్న ఉత్తరాఖండ్ వాస్తవ్యులకు సైతం ఈ యూసీసీని వర్తింపచేయడమనేది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. చట్టంలోని మాటలు, అంతస్సూచనలను నిశితంగా చూస్తే ఉత్తరాఖండ్ చట్టం అధిక సంఖ్యాకుల అంటే హిందువుల మత చట్టాలనే మన్నించి, హిందూయేతర మతాలవారు అనుసరిస్తున్న మత చట్టాలలోని అంశాలను తోసిపుచ్చిందని విశదమవుతుంది. ఉత్తరాఖండ్ చట్టం పౌరస్మృతుల్లో సంస్కరణలకు బీజాలు నాటిందా? లేక భిన్న మతాల మధ్య సంఘర్షణకు నాంది పలికిందా? కాలమే చెప్పుతుంది. భారత రాజ్యాంగ అధికరణ 44లోని ఉమ్మడి పౌర స్మృతి అనే మాటలకు మాత్రం భారతీయ జనతా పార్టీ బాగా ప్రాధాన్యమిస్తుంది. ఆ అధికరణలోని 'పౌరులు', 'దేశ వ్యాప్తంగా' అనే మాటలను మనం ఉపేక్షించకూడదు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా సతీష్



పెద్దపల్లి,ఫిబ్రవరి 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల అధ్యక్షునిగా దాసరి సతీష్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మంథని చందు మాదిగ తెలిపారు. ఈ మేరకు సతీష్ కు శనివారం నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రాంచందర్, పెద్దపల్లి మండల ఇంచార్జి అంబాల నరేష్ పాల్గొని సతీష్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 7న హైదారాబాద్ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని లక్ష డప్పులు,వేల గొంతుల పాటలతో మంద కృష్ణ మాదిగ ఆద్వర్యంలో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని సతీష్ కోరారు.

# జర్నలిస్టుకు విజ్జన్న యువసేన చేయూత

### - రూ.10 వేల ఆర్థిక చేయూత నందించిన అల్లం వినోద్ రెడ్డి



కాల్వశ్రీరాంపూర్ ,ఫిబ్రవరి 01:(ప్రజాకలం ప్రతినిధి)

ఎవరికి ఏ ఆపద సంభవించిన నేనున్నానంటూ ఎప్పుడు ముందుంటూ తనకు తోచిన సాయం అందిస్తున్న విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఓ జర్నలిస్టుకు ప్రమాదం జరిగి కాలు కోల్పోయి దీనస్థితిలో ఉన్న ఆయనకు రూ. 10వేల నగదు అందించి నేనున్నాను అంటూ అండగా నిలిచారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాతుపల్లి గ్రామానికి చెందిన బందెల రాజశేఖర్ గత రెండు దశాబ్దాలుగా వివిధ దినపత్రికలలో పనిచేస్తున్నారు. గత నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి చిన్నరాతిపల్లి గ్రామంలో బందెల రాజశేఖర్ ను శనివారం పరామర్శించారు. బందెల రాజశేఖర్ కు 10వేల ఆర్థిక సాయం అందించి తనకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ బందేల రాజశేఖర్ లాంటి సీనియర్ జర్నలిస్టు ప్రమాదానికి గురై కాలు కోల్పోవడం దురదృష్టకరమైన సంఘటనని విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని భవిష్యత్తులో వైద్య ఖర్చుల కోసం తాను కొంత ఆర్థిక సాయం అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆయన వెంట సీనియర్ జర్నలిస్టు దొమ్మటి రాజేష్,వోడ్నాల అజయ్,గూగులోతు రామచందర్,బందెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఎంపీటీసీ స్థానాలు పెంచాలని ఎంపీఓ కు వినతి పత్రం



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 1: బుగ్గారం మండలం లో ఎంపీటీసీ స్థానాలు పెంచాలని శనివారం రోజున మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీఓ కు వినతి పత్రం అందజేసిన బుగ్గారం గ్రామ ప్రజలు. ఇటీవల ప్రభుత్వం వెలువరించిన ముసయిదా ఎంపిటిసి స్థానాలలో బుగ్గారం,చంద్రయ్యపల్లి లను కలిపి ఒక్క ఎంపీటీసీ స్థానం గా ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు ఉన్నాయి అని బుగ్గారం గ్రామవాసులు వ్యతిరేకిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన చూస్తే బుగ్గారం గ్రామంలో 4000పై చిలుకు ఓటర్లు ఉండి రెవేన్యూ లో అతిపెద్ద గ్రామం కావున రెండు ఎంపీటీసీ స్థానాలను ఏర్పాటు చేయడం వలన పరిపాలన సౌలభ్యం ఏర్పడుతుందని ప్రజలు ఎంపీవో ఆఫజల్ మియా కి తెలిపారు. గతంలో చిన్నాపూర్, చందాయపల్లె, బుగ్గారం కలిపి ఒకే ఎంపీటీసీ స్థానంగా ఉండేవి. కానీ ఇప్పుడు జనాభా పెరిగిపోయింది దీన్ని దృష్టిలో ఉంచుకొని చంద్రయ్యపల్లి,చిన్నపూరు ఒక ఎంపీటీసీ స్థానంగా బుగ్గారం గ్రామాన్ని రెండు ఎంపీటీసీ స్థానాలుగా ప్రభుత్వం ప్రకటించాలని బుగ్గారం మండల ఎంపీ ఓ అఫ్జల్ మియా కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ సుద్దాల శరత్ చందర్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం సత్తయ్య, బిజెపి నాయకులు సుంకం ప్రశాంత్, తాజా మాజీ వార్డు సభ్యులు పొన్నం శంకర్, నక్క జితేందర్, ప్రభాకర్, కొమురయ్య, రాజు, నారాయణ రెడ్డి, రైమత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామాల పర్యటన

### - ఎమ్మెల్యే ఎమ్మెల్యే విజయరమణా రావు



పెద్దపల్లి,ఫిబ్రవరి 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామాల పర్యటన చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్యే విజయరమణా రావు తెలిపారు. మండలంలోని కాపులపల్లి,కనగర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం పర్యటించారు. ప్రభుత్వం అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిశీలించి పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప,వైష్ చైర్మన్ మల్లరెడ్డి,మాజీ ఎంపీటీసీ ఏడవెల్లి శంకర్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి,మాజీ వెలిచలా రాజయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్,మల్లేష్ యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు చొక్కాన్న,తిరుపతి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్,మండల అధ్యక్షులు జడల రాజు,స్వామి, రాజు,సాయి, పోచాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేయి గొంతుకల ప్రదర్శనకు మద్దతుగా మాదిగ లాయర్స్ ఫెడరేషన్ భారీ ర్యాలీ



గోదావరిఖని, ఫిబ్రవరి 01:(ప్రజాకలం ప్రతినిధి)

ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు,వేల గొంతుకల ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ గోదావరిఖని పట్టణంలో శనివారం మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. గోదావరిఖని కోర్టు నుండి ప్రెస్ క్లబ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి 7న జరిగే ప్రదర్శన విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీలో పాల్గొన్న బార్ అసోసియేషన్,అడ్వకేట్ పరిషత్ కు వివిధ దళిత సంఘాలకు మాదిగ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ అడ్వకేట్ జూపాక వెంకట్, ప్రధాన కార్యదర్శి,పెరిక మనోహర్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఏబిసిడి వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మాదిగ లాయర్స్ ఫెడరేషన్ చేపట్టిన భారీ ర్యాలీలో ముఖ్య అతిథిగా హాజరైన బార్ అసోసియేషన్ అధ్యక్షులు తో తౌటం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ న్యాయవాద పరిషత్ బాధ్యులు సిరిగి సంజయ్ కుమార్ లు అధ్యక్షురాలు శైలజ,మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య,బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి పోచం,సిఐటియు కేంద్ర కమిటీ అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి,తెలంగాణ బొగ్గు గనుల కార్మిక సంఘం ఆర్జీవన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్,సీనియర్ అడ్వకేట్ శంతన్ కుమార్, పెద్దెల్లి ప్రకాష్,తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ మైస రాజేష్,జనరల్ సెక్రెటరీ బొంకూరి మధు,ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ మాట్లాడారు,మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీకి సంపూర్ణ మద్దతు తెలిపారు 7న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు ఈర్ల శ్రీనివాస్,మంతెన రాజేష్,మాదిగ హక్కుల,నాయకులు వడ్లూరి శ్రీనివాస్,మాదిగ మిత్రమండలి జిల్లా అధ్యక్షులు బుష్పాక సంతోష్ ప్రధాన కార్యదర్శి ఇరుగురాల సంతోష్,నాయకులు దాసరి ఎల్లయ్య,కొత్తపల్లి,దుర్గాప్రసాద్, ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కుంగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,మైసరాజేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లె బాబు మాదిగ,కన్నూరి ధర్మేందర్,మడిపల్లి దశరథం కాశిపాక రాజయ్య, సీనియర్ అడ్వకేట్స్ బల్మూరి అమరేందర్రావు, మురళీధర్, ఆసంపల్లి రవి,షహనాస్, పులిపాక రాజ్ కుమార్ వివిధ పార్టీల నాయకులు ట్రేడ్ యూనియన్ నాయకులు ఓసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ,కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం వసంత కృషి

### - మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి భూమేశ్వర్



జగిత్యాల ఫిబ్రవరి 01(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :

నమ్మిన సిద్ధాంత్తానికి కట్టుబడి పేదలకు సేవచేసిన ప్రజల మనిషి మాజీ జెడ్పిటిసి గజ్జెల వసంత అని సిపిఐ జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు మాజీ జెడ్పిటిసి గజ్జల వసంత ఇటీవల మృతి చెందగా గజ్జెల స్వామి కుటుంబాన్ని శనివారం ఇరుగురాల భూమేశ్వర్, తదితరులు పరమర్శించి సానుభూతి తెలిపారు. విప్లవ ఉద్యమంలో పనిచేసిన వామపక్ష భావజాలం కలిగినవసంత తను నమ్మిన పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని భూమేశ్వర్ అన్నారు. మాజీ జెడ్పిటిసి గజ్జల వసంత మరణం చాలా బాధాకరనీ పేర్కొంటూ ఆమె మృతి పేద ప్రజలకు తీరని లోటన్నారు.

దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పోరాడినటువంటి వ్యక్తి వసంత అని ఆమె త్యాగాలు వెలకట్టలేవని చెబుతూ .ఆమె మృతి పట్ల ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తూ సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, డిహెచ్ పీ ఎస్ మండల కన్వీనర్ బొమ్మన పురుషోత్తం, మాజీ ఎంపిటిసి ఆత్మకూరి చందు, జుట్టు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ఆందోళన



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 1 (ప్రజా కలం)మున్సిపల్ ఆఫీస్ ముందు రెండు నెలల జీతం, మే నెలలో పెంచిన పిఆర్.సి బకాయి 1000 రూపాయలు, దాని మొత్తం 7000, పాత బకాయి పిఆర్సి 3600 వెంటనే విడుదల చేయాలని మున్సిపల్ కార్మికులు శనివారం ఉదయం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు బర్ల లక్ష్మణ్, మహేశ్, కుమార్ సంజీవ్, శ్రీకాంత్, శ్రీనివాస్, సుమన్,మధురమ్మ, నరసయ్య, పోచయ్య, వాజిద్, ఇబ్రహీం, బిక్షపతి, రమేశ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. సందర్భంగా సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ అక్షయ్ స్పందించి బకాయిలు ఏమి ఉన్న ఈనెల 5 తారీఖు లోపే ఇస్తామని హామీ ఇచ్చారు.

# లక్ష డప్పుల లాంగ్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ



పెద్దపల్లి,ఫిబ్రవరి 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్ తో సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వేల గొంతులతో మాదిగల మహోత్తర సాంస్కృతిక ప్రదర్శన పోస్టర్లను శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వైట్ హౌస్ లో ఆవిష్కరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా మాదిగ,ఇతర ఎస్సీ కులాలకు తీరని ద్రోహం,మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవడానికి ఈనెల 7న హైదరాబాద్ లో లక్ష డప్పుల లాంగ్ మార్చ్ జరగబోతున్నదని,ఇది ప్రపంచ చరిత్రలో మునుపెన్నడూ జరగని అతిపెద్ద సాంస్కృతిక ఉద్యమం అని అందుకు మాదిగలు,ఇతర ఎస్సీ కులాలు డప్పులు,వాయిద్యాలతో సిద్ధం కావాలని నాయకులు పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో టి పీసీసీ నాయకులు పెర్క శ్యామ్, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు మామిడిపల్లి బాపయ్య,అంబాల రాజేందర్,ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ రామచంద్రం,జిల్లా అధ్యక్షులు మంథని చందు,పెద్దపల్లి మండల ఇంచార్జి అంబాల నరేష్,రేణిగుంట్ల సాగర్, పెర్క సంతోష్,గుండా థామస్,కాదాసి చంద్రమౌళి,కుక్క రవి,బాసంపల్లి శ్రీనివాస్,ఉపేందర్,దాసరి సతీష్,సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# 3న పల్లవి మోడల్ స్కూల్ లో సామూహిక అక్షరాభ్యాసం

పెద్దపల్లి,ఫిబ్రవరి 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)ఈనెల 3న వసంతపంచమి సందర్భంగా పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి పల్లవి మోడల్ స్కూల్ లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించనున్నట్లు కరస్పాండెంట్ శోభారాణి తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి 5 ఏళ్ళ లోపు పిల్లలకు తల్లిదండ్రులు అక్షరాభ్యాసం కోసం తీసుకురావాలని కోరారు. వారికి ఉచితంగా ప్రవేశం కల్పిస్తామని చెప్పారు. అక్షరాభ్యాసం కోసం వచ్చే వారు 9849122772, 9676387766, 7680927224 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, ఫిబ్రవరి 2, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## బౌద్ధ మహా సభను విజయవంతం చేయండి

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 1 (ప్రజా కలం)ఆదివారం రోజు మెట్ పల్లి పట్టణంలో నిర్వహించే బౌద్ధ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు అంబేద్కర్ పార్కులో బౌద్ధ గురువులు బంతి సత్య బోధి, మరియు బౌద్ధ రతన్ బీహార్ మెట్పల్లి మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండలం ప్రజలు తరలిరావాలని కోరుతూ బౌద్ధమహాసభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో నవ యన్ బుద్ధిస్ట్ సొసైటీ సభ్యులు నిరటి నరేందర్, దయ్య రఘు, గోరుమంతుల సురేందర్,, కురుమ దేవయ్య, బత్తుల ప్రమోద్, వెంకటేష్, నీరటి శ్రీకాంత్ పాల్గొన్నారు



## అటు పోరాదు..ఇటు రారాదు..

### - గల్లిలలో వాహనాల పార్కింగ్ తో ప్రజలకు ఇక్కట్లు
### - పట్టించుకోని అధికారులు



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 1 (ప్రజా కలం)

అసలే అవి చిన్న చిన్న రోడ్లు దానికి తోడు వివిధ రకాల వ్యాపార సముదాయాలు ఆ వ్యాపార సముదాయాల ముందు వాహనాల పార్కింగ్, ఇది చాలదన్నట్లు కొందరు వ్యాపారస్తులు భారీ వాహనాలను నిలపడంతో అటు వైపు పోరాదు..ఇటువైపు రారాకుండ తయారయ్యాయి ఆ గల్లీలు..ఇలాంటి దృశ్యమే శనివారం "ప్రజాకలం" కెమెరాకు చిక్కింది.వివరాల్లోకి వెళితే పట్టణంలోని కొత్త బస్టాండ్ అవుట్ గేట్ ఎదురుగా డీసీఎంఎస్ గోదాం గల్లీలో ఒక వైపు ఆటో పార్కింగ్ చేసి ఉండగా మరో వైపు లోడుతో ఉన్న లారీ నిలిపి ఉండడంతో ఆ గల్లి నుండి వచ్చే పాదచారులు, ఇతర వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రతి నిత్యం ఈ గల్లీలో వాహనాల పార్కింగ్ తో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని భారీ వాహనాలు ఇరుకు గల్లీలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## హేమాచలుని దర్శించిన ఐటిడిఏ పిఒ



మంగపేట ఫిబ్రవరి 01 (ప్రజా కలం ప్రతినిధి)

ములుగు జిల్లా మంగపేట మండలంలో మల్లూరు గుట్ట పైన స్వయంబుగా వెలసిన అఖిలండకోటి బ్రహ్మాండ నాయకుడు హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చుంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్లను ఏటూరునాగారం ఐటిడిఏ పిఒ చిత్ర మిశ్రా బంధువులతో ఆలయ దర్శనం చేసుకున్నారు ముందుగా ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ అర్చకులు పిఒ కు వారి పేరు మీద స్వామివారికి అర్చనలు చేసి స్వామివారి విశిష్టత గుట్ట మహిమ లు చింతమని జలపాతం గురించి వివరించి ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు శేషు వస్త్రాలు అందజేశారు వీరి వెంట ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు




మంగపేట ఫిబ్రవరి 01 (ప్రజా కలం ప్రతినిధి)

మంగపేట మండలం నర్సింహాసాగర్ గ్రామానికి చెందినబి ఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ఇనగంటి రమేష్ బిందుశ్రీ ల రెసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మల్లూర్ దేవస్థానం చైర్మన్ నూతిలకంటి ముకుందం నర్సింహసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉ డుగుల శ్రీనివాస్ మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేక్కం జగదీష్ యూత్ నాయకులు గౌని రమేష్ ముప్పారాపు సందీప్ పార్టీ నాయకులు సోమన్న కొమరయ్య మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

## టూ వీలర్ మెకానిక్ సంఘం అధ్యక్షులుగా రాజేశ్వర్

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 1 (ప్రజా కలం ప్రతినిధి )

మెట్పల్లి టూ వీలర్ మెకానిక్ సంఘం అధ్యక్షులుగా డబ్బా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్. ప్రస్తుతం మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్ అధ్యక్షులుగా శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సమ్మయ్య, క్యాషియర్ గజ్జె హరీష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా సురేష్, ఎస్ కే బాబా, సిహెచ్ ప్రవీణ్, రాజశేఖర్, నవీన్ లు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన కార్యవర్గానికి సాల్వాలతో ఘనంగా సత్కరించారు.కాగా అధ్యక్షునిగా ఎన్నుకున్న తోటి మెకానికులకు ధన్యవాదాలు తెలిపారు.



### ఘనంగా మార్కండేయ మహర్షి
## జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 1 ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని డబ్బా గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ మహర్షి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు క్యాతం రాజకుమార్,భూస రమేష్, డబ్బా మాజీ ఉ పసర్పంచ్. ప్రస్తుత మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్ , పారిపెల్లి రఘు, వడ్డేపల్లి శ్రీనివాస్, వడ్డేపల్లి రంజిత్,క్యాతం ప్రసాద్ తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కృష్ణారావు

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 1 (ప్రజా కలం ప్రతినిధి )

సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి కుటుంబాలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ గ్రామంలో బాధిత కుటుంబాలను సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆస్పత్రిలో అక్కడ కోరుకుంటున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కృష్ణారావు కల్పించారు. వర్ష కొండలో సహకార సంఘం



ఏర్పాటు చేయాలని కృష్ణారావుకు గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగాం గంగాధర్, బూస రాజేశ్వర్,జాన శంకర్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పొనకంటి వెంకట్, తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి రూ. 95 లక్షల చెక్కు పంపిణీ




జగిత్యాల, ఫిబ్రవరి 1(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) : విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి రూ. 95 లక్షల విలువైన చెక్కును శనివారం టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సూర రామకృష్ణారెడ్డి అందజేశారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం రాగోజిపేటకు చెందిన అరిసెల వెంకటేశం రెండేండ్ల కిందట రూ.50 లక్షల టర్మ్ పాలసీతో పాటు రూ.45 లక్షల ప్రమాద బీమా పాలసీ తీసుకున్నారు. వెంకటేశం విద్యుత్ ప్రమాదంలో మరణించగా అతని భార్య అరిసెల సరితకు రూ.95 లక్షల చెక్కును వారి నివాసానికి వెళ్లి బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆదర్శ్ కుమార్, వీరస్వామి, చంద్రశేఖర్, మహేందర్, బ్రాంచ్ ప్రతినిధులు గోపు బాపురెడ్డి, బొమ్మ సాయి శరణ్, గట్టు అనిల్, గొట్టే రమేష్, కె సతీష్, కె రాజేందర్, సిహెచ్ ప్రశాంత్, సత్యజిత్ పాల్గొన్నారు. ఇంటి పెద్దను కోల్పోయి దుఃఖంలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకున్న టాటా ఏఐఏ సంస్థకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి

### - ఈనెల 4వ తేదీన ఇండోర్ లో జరిగే పోటీల్లో పాల్గొననున్న విద్యార్థి
### - అభినందించిన డీఈవో మాధవి, ఎంఈఓ రాజయ్య


సుల్తానాబాద్,ఫిబ్రవరి01:(ప్రజా కలం ప్రతినిధి) జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన ఐపీఎస్ పాఠశాల విద్యార్థి.ఈనెల 4 తేదీ నుంచి మధ్యప్రదేశ్



రాష్ట్రంలోని ఇండోర్ లో నిర్వహించే జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల కు చెందిన విద్యార్థి ఏం సంప్రీత్ ను డీఈవో మాధవి అభినందించారు.ఈ సందర్భంగా డి ఈ ఓ మాధవి జాతీయ క్రీడాకారున్ని అభినందిస్తూ పెద్దపల్లి జిల్లా నుంచి జాతీయస్థాయిలో పాల్గొనడానికి వెళ్తున్న క్రీడాకారుడు మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఎంఈఓ రాజయ్య,పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలానికి,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్ విద్యార్థి ఏం సంప్రీత్ ను కోచ్ సత్యనారాయణ ను అభినందించారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 1: బుగ్గారం మండల కేంద్రం లోని భక్త మార్కెండేయ ఆలయం లో జయంతి ఉత్సవాలు ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఏమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి లు పాల్గొని ప్రతేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,బీజేపీ నాయకులు , పద్మశాలి సంఘం రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు సింగం పద్మ, మామిడాల కవిత, పద్మశాలి సంఘం అధ్యక్షులు బండారి మహేష్ భూదారపు పరమేశ్వర్ కార్యవర్గ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారిని..

మల్లాపూర్ ఫిబ్రవరి 01 ( ప్రజా కలం ప్రతినిధి )

మల్లాపూర్ మండలం లోని సిరిపూర్, మొగిలిపేట గ్రామ లలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారిని లావణ్య తనిఖీ చేశారు.



పిఎసిఎస్ సిరి పూర్, నవనీత ఫర్టిలైజర్స్ మొగిలిపేట, సిరి పూర్ గ్రామం లోని సీ తా రా మాం జ నే య ం పర్టీలైజర్స్ స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్ లు పరిశీలించగా కే రైతుకు ఎక్కువ మొత్తంలో యూరియా ఇచ్చినట్టు గుర్తించటం జరిగింది అన్నారు. సదరు డీలర్స్ ఎక్కువ మొత్త ంలో యూరియా ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో సంజాయిషీ కోరుతూ ఉత్తర విలు జాయిన్ చేయడం జరిగిందని తెలిపారు డీలర్స్ తప్పనిసరిగా ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మాలని తెలిపారు రైతులు కొనుగోలు చేయడానికి వచ్చినప్పుడు పట్టా దారు పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు తప్పని సరిగా తీసుకోనీ రావాలని తెలిపారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు



గొల్లపెల్లి ఫిబ్రవరి 01 ప్రజా కలం ప్రతిని ధి మండల కేంద్రంతో పాటు లొత్తునూర్, వెనుగుమట్ల గ్రామాలతో పాటు ఆయా గ్రామాలలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఉదయమే నుండే మార్కండేయ దేవస్థానంలో అభిషేకం, పూజ,కార్యక్రమాలు వేదమంత్రాల మధ్య నిర్వహించారు.భక్తులు భక్త మార్కండేయ స్వామిని దర్శించుకున్నారు.అనంతరం భక్తులకు లొత్తునూర్ లో కొప్పు పద్మ రమేష్ వెనుగుమట్లలో వాసం అమృత శ్రీనివాస్ భక్తులకు అన్నదానం చేశారు. ఆలయాకమిటి చైర్మన్ సామల చిన్న గంగారాం, కొప్పు గంగాధర్ కొప్పు గంగాధర్,కొప్పు సత్తయ్య చైర్మన్ వాసం తిరుపతి,గజేంగి వెంకటేశ్,శ్రీనివాస్ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు

## నూతన విద్య పాలసీ రూపకల్పన పై ప్రజాభిప్రాయ సేకరణ

### - విద్యా కమిషన్ చే ఫిబ్రవరి 4న ప్రజా అభిప్రాయ సేకరణ
### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ఫిబ్రవరి 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఫిబ్రవరి 4న మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చే రాష్ట్ర నూతన విద్య పాలసీ రూపకల్పన పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రాష్ట్ర విద్యా పాలసీ రూపకల్పన కోసం విద్యా కమిషన్ కు బాధ్యతలు అప్పగించిందని, ఇందులో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు.మన పెద్దపల్లి జిల్లాలో




సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నందు ఫిబ్రవరి 4న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.ప్రజాభిప్రాయ కార్యక్రమంలో టీచర్లు,జూనియర్ లెక్చరర్లు,డిగ్రీ ప్రొఫెసర్,ఇంజనీరింగ్ కళాశాల పిజి కళాశాలల అధ్యాపకులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు,విద్యా నిపుణులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను విద్యా కమిషన్ కు తెలియజేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సర్వే కు సహకరించాలి

### - మున్సిపల్ కమిషనర్ మోహన్



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 1 (ప్రజా కలం)డ్రోన్ సర్వే కు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ సూచించారు.మెట్ పల్లి పట్టణంలో సర్వే ఆఫ్ ఇండియా టీం సభ్యులు చేపట్టిన మాస్టర్ ప్లాన్ డ్రోన్ సర్వే శనివారం లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సర్వేను మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ప్రారంభించినారు. సర్వేకు అవసరమగు మెయిన్ పాయింట్స్ గుర్తించుట ప్రారంభమైందని, సిబ్బందిని కూడా కేటాయించడం జరిగిందని కమిషనర్ వెల్లడించారు. మాస్టర్ ప్లాన్ డ్రోన్ సర్వేనకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, సర్వే ఆఫ్ ఇండియా టీం సర్వేయర్ వి. గోపాల్ రావు, టీం మెంబర్స్ ఫిలిప్స్ రాజ్, ఈశ్వరయ్య, రాజేంద్రప్రసాద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థల పరిశీలన



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 1 ( ప్రజా కలం) భరత ముని జయంతి సందర్భంగా మెట్ పల్లి మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించే ద్విశత పేరిణి నృత్యోత్సవం కు సంబంధించిన వేదిక స్థలాన్ని శనివారం నిర్వాహకులు పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీవాణి మాట్లాడుతూ మెట్ పల్లి లోని స్టేడియంలో ఫిబ్రవరి రెండో తేదీన నిర్వహిస్తున్నట్లు పట్టణ గ్రామీణ ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి నృత్య కళా నిలయం సంస్థ నిర్వాహకులు నాట్య మయూరి టి. శ్రీవాణి, గుర్రాల గంగాధర్, అందే మారుతి బాపూజీ, మహమ్మద్ ఖుతుబ్ పాషా, నునుగొండ నరేష్ కుమార్, పరంకుశం నరసయ్య, నాట్యాచారులు బొమ్మిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల కు 100 ప్లేట్లు అంగన్ వాడి కేంద్రానికి ఆట వస్తువుల పంపిణీ

ఎండపల్లి, ఫిబ్రవరి 01 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామం లో శనివారం రోజున మండల ప్రాథమిక పాఠశాల కొత్తపేట కు బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తపేటశాఖ వారు కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ ప్రోగ్రామ్ లో భాగంగా కొత్తపేట పాఠశాల కు 100 ప్లేట్లు మరియు అంగన్ వాడి కేంద్రానికి ఆట వస్తువులు మరియు చార్ట్స్ బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావు అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్ అనిల్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ కార్య క్రమం లో పాఠశాల ఉ పాధ్యాయు లు శ్రీనివాస్ తిరుపతి శ్రీమతి శైలజ శ్రీమతి యాదలక్ష్మి జగన్నాథ రావు మరియు అంగన్వాడి టీచర్ రమ పాల్గొన్నారు.



## మధిర పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా సజ్జ ప్రసాద్

### మధిర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలతో నియామక పత్రం అందజేత



మధిర ఫిబ్రవరి 1( ప్రజా కలం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ సామాజిక విభాగాల అధ్యక్షులు నియామకాల కార్యక్రమాల్లో భాగంగా పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షునిగా సజ్జ ప్రసాద్ ను నియమించారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ రమణ నాయక్ సమక్షంలో మండల పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా సూరంశెట్టి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు నియామకం చేపట్టడం జరిగిందని అన్నారు. పార్టీ నీ బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను పటిష్టం చేయడం జరుగుతుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు మున్సిపాలిటీ ఎన్నికలలో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. తనకు ఎస్టి సెల్ పట్టణ అధ్యక్షునిగా నియమించడం పట్ల సజ్జ ప్రసాద్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పార్టీ మండల కమిటీ పట్టణ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు తోపాటు పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన పదవికి న్యాయం చేస్తానని పార్టీ గెలుపులో కీలకపాత్ర పోషిస్తానని ప్రసాద్ పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అర క్వింటా బియ్యం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్

పాలేరు ఫిబ్రవరి 01( ప్రజా కలం న్యూస్) పాలేరు ఎదులాపురం శనివారం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన కట్టకూరి. వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.వారి కుటుంబ పరిస్థితులు బాగా లేకపోవడం తో వారి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా అర క్వింట బియ్యం సురేష్ నాయక్, అందించారు.ఏళ్ల వేళలా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉ ంటుందని భరోసా ఇచ్చారు.

## రామంజపూర్ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్



ఫిబ్రవరి 1 వెంకటాపూర్ (రామప్ప )ప్రజాకలం :-వెంకటాపూర్ మండలంలోని రామంజపూర్ గిరిజన ఆశ్రమం పాఠశాలను స్థానిక తహసిల్దార్ గిరిబాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలు విద్యార్థుల చదువులను అలాగే విద్యార్థులకు పెట్టే భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వారిని వారికి ఉత్తమ బోధన జరిపి వారికి మంచి భవిష్యత్తు అందజేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులతో కలిసి ఎమ్మార్వో భోజనం చేశారు.

# మధ్యాహ్నానికే మూతపడ్డ పశువుల ఆసుపత్రి

## - సమయానికి పశువుల వైద్యులు లేకపోతే పశువుల పరిస్థితి...?

వికారాబాద్ ఫిబ్రవరి 01(ప్రజాకలం ప్రతినిధి )

పరిధిలో పశువుల ఆసుపత్రిలో సమయపాలన లేకుండా పశువుల వైద్య అధికారులు ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామానికి చెందిన పశువుల ఆసుపత్రి మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు తాళం వేయడం జరిగిందని,గుబ్బడి పత్తేపూర్ గ్రామంలో మూడు గంటలకే పశువుల ఆసుపత్రికి తాళం వేయడం జరిగిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపించారు. పశువుల ఆస్పత్రి సిబ్బంది వారి ఇష్టానుసారంగా విధులు నిర్వహించడం జరుగుతుందని పలువురు పేర్కొన్నారు. గుబ్బడి పత్తేపూర్ గ్రామంలో జనవరి మాసం 21వ తేదీన ఓ రైతుకు జరిగిన సంఘటన విషాదం చోటు చేసుకున్న పశువుల ఆసుపత్రి వైద్య సిబ్బంది లో మార్పు కనిపించడం లేదని ప్రజలు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలలోని రైతులు పంట పొలాల దగ్గర పనిచేస్తున్న సమయంలో కానీ, పశువులను మేతకు తీసుకెళ్లే సమయంలో కానీ ఎలాంటి సంఘటనలు జరుగుతాయో ఊహించలేనివని పలువురు పేర్కొన్నారు. వైద్య సిబ్బంది సాయంత్రం వరకు అందుబాటులో ఉండవలసిన వారు మధ్యాహ్నానికే పశువుల ఆసుపత్రులకు తాళం వేసుకొని వెళ్లటం ఎంతవరకు సరి అయిందో అధికారులు ఆలోచించుకోవాలన్నారు. పశువులకు




అకస్మాత్తుగా అనారోగ్యం సంభవించినప్పుడు హుటాహుటిన మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించాలంటే సాధ్యమయ్యే పని కాదని పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో వైద్యులు సమయానికిలంగా ఉండే విధంగా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ పశువుల ఆసుపత్రిలపై సంబంధిత అధికారులు పర్యవేక్షించి పశువుల వైద్యులు సమయాన్నికూలంగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

**పశువుల వైద్యాధికారి శ్రీ ప్రియ వివరణ**

నవాబు పేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామ పరిధిలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రం శనివారం మధ్యాహ్నానికి మూతపడటంతో ఈ విషయమై ఎల్లకొండ గ్రామ ప్రాథమిక పశు వైద్య కేంద్రం డాక్టర్ శ్రీ ప్రియను వివరణ అడగగా అనారోగ్యంగా ఉండటంవల్ల శనివారం విధులకు సెలవు పెట్టడం జరిగిందని వివరణ ఇచ్చారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 01:(ప్రజా కలం ప్రతినిధి)మండల కేంద్రంలో శనివారం భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను పద్మశాలి సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్త మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు



వేసి పూజలు చేశారు.ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు మాట్లాడుతూ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని పద్మశాలి కుల బాంధవులు అంగరంగ వైభవంగా జరుపుకున్నామని జయంతి సందర్భంగా భక్త మార్కండేయ స్వామి రథోత్సవాన్ని కార్యక్రమం చేపట్టడం జరిగిందని పద్మశాలి కుల బాంధవులు కలిసికట్టుగా ఉండి అందరూ ఏకస్తులై ఈ రథోత్సవం జరుపుకోవడం జరిగిందని అన్నారు ప్రతి సంవత్సరం కూడా ఇలాగే మార్కండేయ జయంతి మరియు రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి కుల బాంధవులైనటువంటి మార్కండేయ స్వామిని కొలుచుకుంటూ అంగరంగ వైభవంగా ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సుధాకర్,మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు,సంఘం నాయకులు ఆడెపు రాజు,ఆడెపు శ్రీనివాస్,వొడ్నాల రాజయ్య,వొడ్నాల శ్రీనివాస్,వొడ్నాల రమేష్,చేరాల శంకర్,కుమ్మరికుంట కుమార్,పాసి కంటి రవీందర్,గోలి శ్రీకాంత్,గోలి శ్రీనివాస్,గోలి నరేష్,గూట్ల శ్రీహరి,కాసర్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర విద్యా విధానమే సెయింట్ గాబ్రియల్స్ హైస్కూల్ లక్ష్యం

### - ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ పోలిశెట్టి ఆంటోనీ




హనుమకొండ ఫిబ్రవరి 1 ప్రజా కలం ప్రతినిధి


సమగ్రమైన విద్యా విధానంతో ఎంతమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత విద్యావంతులుగా ఎదిగారని సెయింట్ గాబ్రియల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ పోలిశెట్టి ఆందోని అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా ఫాతిమా నగర్ లోని సెయింట్ గాబ్రియల్స్ హైస్కూల్ 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల డిఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్,హై కోర్ట్ అడ్వకేట్ నేహా అగర్వాల్,రమ్యా రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 70 వసంతాలు పూర్తి చేసుకున్న సెయింట్ గాబ్రియల్స్ హై స్కూల్ లో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్నారని అన్నారు.పాఠశాలలో నిష్ణాతులైన అధ్యాపకులచే బోధనను అందించి విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎంతోమంది క్రీడాకారులుగా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసామన్న. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానముతో పోటీ ప్రపంచంలో విద్యా వైజ్ఞానిక పరంగా విద్యార్థులను తీర్చిదిద్ది ఎన్నో ప్రశంసలు పొందామన్నారు.పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నూటికి నూరు శాతం అత్యుత్తమ ఫలితాలను సాధించామని పేర్కొన్నారు.ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో స్థిరపడి సేవలందిస్తున్నారు.

వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా కీర్తి ప్రతిష్టలు పెంపొందించుకునే విధంగా సూచనలు సలహాలు వారికి అందిస్తున్నట్లు తెలిపారు.ఇటీవల నిర్వహించిన సర్వేలో జాతీయ స్థాయిలో తమ పాఠశాలకు గుర్తింపు రావడం సంతోషం వ్యక్తం చేశారు.

ఇదే స్ఫూర్తితో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది దేశానికి సేవ చేసే మార్గనిర్దేశాలను అవలంబించే విధంగా ఉపాధ్యాయులచే బోధిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ ప్రిన్సిపాల్ బ్రదర్ అరుణ్ ప్రకాష్, బ్రదర్ జై కో అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా మహేష్ కుమార్

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 01 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా మహేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్గా విధులు నిర్వహించిన శ్రీహరి రాజు బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ అయ్యారు. మహేష్ కుమార్ నిజామాబాద్ పట్టణంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గా అలాగే ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ గా కొన్ని నెలలపాటు విధులు నిర్వహించి ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా



వచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ ను అభివృద్ధి పథంలో నడిపేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఇందుకు పురపాలక ప్రజలు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు సహకరించా లన్నారు. అందరి కృషితోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.


# ఎస్సీ నియోజకవర్గంలో దళిత అధికారికి అవమానం






**వికారాబాద్**
**ఫిబ్రవరి 01(ప్రజాకలం ప్రతినిధి)**

వికారాబాద్ జిల్లా, ఎస్సీ రిజర్వేషన్ అసెంబ్లీ నియోజకవర్గం అయినా వికారాబాద్ లో ఓ దళిత అధికారికి అవమానం జరిగింది. ఈ నియోజకవర్గం నుండి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాన్ని శనివారం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. అయితే ఇక్కడ ఏర్పాటుచేసిన శిలాఫలకంపై విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ సంజీవ పేరును ముద్రించలేదు. దీంతో అతను దళిత వర్గానికి చెందిన అధికారి కాబట్టి, ఉన్నతాధికారులు కావాలనే ఆయన పేరును తొలగించినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై సదరు అధికారి కూడా మీడియా ముఖంగా తన ఆవేదనను వ్యక్తం చేశారు. శిలాఫలకాల ముద్రణకు ముందు జాబితాలో కంప్యూటర్ డిజైనింగ్ లోనూ ఆయన పేరు ఉన్నప్పటికీ, శిలాఫలకం పై మాత్రం ఎందుకు వేయలేదని పలువురు దళిత సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఉద్దేశ పూర్వకంగానే జరిగిందని విమర్శిస్తున్నారు. దీంతోపాటు ఆ శాఖలో దళితులపై గత కొన్ని రోజులుగా ఉన్నతాధికారులు వివక్షకు పాల్పడుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఉన్నటువంటి అంబేద్కర్ చిత్రపటాన్ని ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకువచ్చి వారం రోజుల క్రితమే తీసివేయించారని విశ్వసనీయ సమాచారం. ఈ పూర్వ రంగంలోనే డివిజనల్ ఇంజనీరు సంజీవ పేరును తొలగించారని చర్చనీయాంశం అయింది. దీనిపై వికారాబాద్ జిల్లాలోని వివిధ సంఘాల నాయకులతో పాటు, విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగులు, ఇతర శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరు వెంటనే


తెలంగాణ రాష్ట్ర దక్షిణ మండల విద్యుత్ పంపిణీ సంస్థ
వికారాబాద్ సర్కిల్ ఆఫీస్
నూతన భవన ప్రారంభోత్సవం
గ్రా॥ వికారాబాద్ మం॥ వికారాబాద్ జిల్లా॥ వికారాబాద్
అంచనా విలువ రూ॥ 3.52 కోట్లు తేది : 01-02-2025
ప్రారంభకులు :
గౌ॥ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు
రాష్ట్ర శాసనసభ సభాపతి మరియు శాసన సభ్యులు, వికారాబాద్
ముఖ్య అతిథులు :
గౌ॥ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక మరియు విద్యుత్ శాఖామంత్రి వర్యులు
గౌ॥ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు,
రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు మరియు జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు, రంగారెడ్డి
గౌ॥ డా॥ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి గారు,
ప్రభుత్వ చీఫ్ విప్, శాసన మండలి
గౌరవ అతిథులు
గౌ॥ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు, పార్లమెంట్ సభ్యులు, చేవెళ్ల
గౌ॥ శ్రీ సుంకరిరాజు గారు, శాసన మండలి సభ్యులు
గౌ॥ శ్రీ ఎ.వి.యన్. రెడ్డి గారు, శాసన మండలి సభ్యులు
గౌ॥ శ్రీమతి సురభివాణిదేవి గారు, శాసన మండలి సభ్యులు
గౌ॥ శ్రీ శేరి రాజేష్ రెడ్డి గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వికారాబాద్
గౌ॥ శ్రీ యం. ముత్యం రెడ్డి గారు, పి.ఎ.సి.యస్ చైర్మన్, శివారెడ్డి పేట
ప్రత్యేక ఆహ్వానితులు :
గౌ॥ శ్రీ ప్రతీక్ జైన్ గారు, ఐ.ఎ.యస్., కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, వికారాబాద్
గౌ॥ శ్రీ ముషారఫ్ ఫరూఖీ గారు, ఐ.ఎ.యస్., చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్.
గౌ॥ శ్రీ యస్. నరసింహులు గారు, ఇంచార్జి డైరెక్టర్/ఆపరేషన్స్/టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్.
గౌ॥ శ్రీ ఎల్. పాండ్య గారు, సిఇ/ఆర్ ఆర్ జోన్/టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్.
గౌ॥ శ్రీమతి నూకల లీలావతి గారు, యస్ ఇ/ ఆపరేషన్/వికారాబాద్/టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్.
శ్రీ యన్.వేంకట చంద్రశేకర్ రెడ్డి EE/CIVIL | శ్రీ బి.సంజీవ DE/OP/ వికారాబాద్ | శ్రీ జి.సూర్య DE/T&C/వికారాబాద్
శ్రీ ఐ.శ్రీనివాస్ AEE/CIVIL; | శ్రీ పి.సత్యనారాయణ రెడ్డి ADE/OP/పరిగి | శ్రీ డి.పూర్ణ చంధర్ రావు AE/OP/ వికారాబాద్ టౌన్

డివిజనల్ ఇంజనీర్ సంజీవకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అంబేద్కర్ చిత్రపటాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. శనివారం డివిజనల్ ఇంజనీర్ కు జరిగిన అవమానంపై శాసనసభాపతి ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు. దీంతోపాటు ఆ శిలాఫలకాన్ని తొలగించి డీఈ పేరును జత చేసి తిరిగి ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## విజ్ఞాన విహారయాత్రకు వెళ్లిన మోడల్ స్కూల్ విద్యార్థులు....

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 01 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్ కళాశాల పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహారయాత్రకు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు విహార యాత్రలో భాగంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని బిర్లా ప్రాంటోరియం, బిర్లా టెంపుల్, జూ పార్క్, సాలార్జంగ్ మ్యూజియం, రామోజీ ఫిలిం సిటీ వంటి స్థలాలను చూపించడం జరిగిందన్నారు. విద్యార్థులకు తరగతి గది చదువుతో పాటు బయటి ప్రపంచంలో కొన్ని విషయాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ విజ్ఞాన విహారయాత్రను చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ అధ్యాపకులు శివకుమార్, అనిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సునీల్ రెడ్డిని కలిసిన భీంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఫిబ్రవరి 01:

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజవర్గం భీంగల్ పరిధిలో శనివారం ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మద్దూరి భాస్కర్,ఉపాధ్యక్షుడిగా కోత్వాల లింబాద్రి, కార్యదర్శిగా మీసాల శ్రీనివాస్, కోశాధికారిగా తాటికొండ గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన ప్రెస్ క్లబ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ సభ్యులను సునీల్ రెడ్డి అభినందించారు.

నియోజకవర్గంలో పెద్ద మండలం అయిన భీంగల్ లో విలేఖరులకు ప్రెస్ క్లబ్ లేక ఇబ్బందులు పడుతున్నారని,నాయకుల సమావేశలు చెట్ల కింద జరుగుతున్నాయని,భీంగల్ లో ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించలని సునీల్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించి భీంగల్ తహశీల్దార్ తో మాట్లాడి ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు దుర్గ ప్రసాద్,రాజేశ్వర్,లింబాద్రి తదితరులు ఉన్నారు.






## నేడు మేట్పల్లిలోని బౌద్ధ సమ్మేళనానికి హాజరుకండి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 01:

బుద్ధ భగవానుడు సంపూర్ణ జ్ఞానోదయం పొందిన బౌద్ధగాయ చోట నుంచి తెలంగాణ గడ్డకి వచ్చి బౌద్ధ సమ్మేళనం జర్పనున్న బుద్ధిస్ట్ త్యాగమూర్తి అనగా జిల్లా నిజామాబాద్ మోర్తడ్ మండలం పాలెం గ్రామవాసి భంతే సత్యబోధి గారు. ఐతే వారు వారి టీంతో ఏర్పాటు చేస్తున్న చారిత్రాత్మక బౌద్ధ కూటమికి సెల్యూట్ అంటున్నారు స్థానిక ప్రజలు. ఈ బౌద్ధ సమ్మేళనం బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, నవయాన బుద్ధిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10:నుంచి సాయంత్రం 5:వరకు మెట్పెల్లి సిటీ నందు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవంలో



నాగపూర్ నుంచి నాగ ధమ్మారక్షిత్, బీహార్ నుంచి బుద్ధ రతన్, ముంబై నుంచి మూలనివాసి మాలజీ ఆయన సహచరులు హాజరు కానున్నారు. కావున మన బౌద్ధ త్యాగమూర్తులు బీహార్, మహారాష్ట్ర, ముంబై నుంచి తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నప్పుడు మనం కూడా అంబేద్కర్ వాదులుగా బుద్ధుడి ప్రియులుగా తప్పకుండా హాజరు కావాలని, అట్టి మహసభను విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్టులైన గోడ్కే రవీందర్, సమ్రాట్ అశోక్, అంగులి మాలజీ, మామిడి రాజు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



అనుమతులు లేని కార్పొరేట్ విద్యా సంస్థ శ్లోక

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న

# శ్లోకా విద్యా సంస్థ

- శ్లోక విద్య సంస్థకు అనుమతి లేకుండా ప్రచారం మాత్రం జోరు
- శ్లోక విద్యా సంస్థ బిల్డింగు నిర్మాణమే జరగలేదు అడ్మిషన్ల ప్రచారం ఎలా...
- శ్లోక విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం
- ప్రచారానికి మాత్రమే అనుమతి ఇచ్చాం పాఠశాలకు అనుమతి ఇంకా రాలేదు
- మహేశ్వరం ఎంఈఓ కస్న నాయక్
- చరవాణిలో డిఈఓ ను సంప్రదించగా స్పందించలేదు
- తక్షణమే విద్యాశాఖ అధికారులు వెంటనే శ్లోక విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవాలి
- తుక్కుగూడ మున్సిపల్ ప్రజలు విజ్ఞప్తి

మహేశ్వరం, జనవరి 30, (ప్రజా కలం)




ఎలాంటి అనుమతులు లేకున్నా ప్రచారం మాత్రం జోరు

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న శ్లోకా విద్యా సంస్థ పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక మున్సిపల్ ప్రజలు విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ లో శ్లోక కార్పొరేట్ విద్యాసంస్థ నూతన శాఖను ప్రారంభించాలని నూతన బిల్డింగ్ నిర్మాణం జరుగుతున్న సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండానే మహేశ్వరం నియోజకవర్గంలో జోరుగా గల్లి గల్లి కి ప్రచారం ఓరెత్తిస్తున్నారు. శ్లోకా విద్య సంస్థ వారు మూడు తారీకు నిర్వహించే కార్యక్రమానికి పర్మిషన్ తీసుకున్నారని మహేశ్వరం ఎంఈఓ కస్న నాయక్ తెలిపారు. కానీ పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన తెలిపారు. విద్యా సంస్థలు దరఖాస్తు చేసుకున్నారని ఇంకా అనుమతి రాలేదని ఎంఈఓ తెలిపారు. ఎలాంటి అనుమతులు రాకుండానే బిల్డింగు నిర్మాణం పూర్తి కాకుండానే శ్లోక విద్య సంస్థ అడ్మిషన్ల ప్రచారం ఎలా చేస్తుందని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తెలియక విద్యార్థి తల్లిదండ్రులు లోక విద్యా సంస్థలు చేర్పించి మోసపోతే ఎవరు బాధ్యులు స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని శ్లోక విద్యా సంస్థపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. శ్లోక విద్యా సంస్థ




పూర్తిగా అనుమాతులు వచ్చాకే ప్రచారం అడ్మిషన్లు తీసుకోవాలని స్థానిక ప్రజల కోరుతున్నారు.

అలాగే బిల్డింగ్ కూడా పూర్తికాకుండానే అడ్మిషన్లు తీసుకొని ఏం చేసారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులకు ఇది కనిపించడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే శ్లోక విద్య సంస్థపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## చౌదర్ గూడా గ్రామపంచాయతీ పరిధిలో

# పని చేయని నిఘా నేత్రాలు

- మాజీ సర్పంచ్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు
- గ్రామంలో దొంగతనాలు ఇంకా ఏం జరిగినా తెలియని పరిస్థితి
- ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానం
- సీసీ కెమెరాలు పనిచేయడం లేదని గ్రామ కార్యదర్శికి తెలియదా...
- సీసీ కెమెరాలు వెంటనే రిపేర్ చేయించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి

శంషాబాద్, జనవరి 31, (ప్రజా కలం)




రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం చౌదరిగుడ గ్రామ గ్రామపంచాయతీ పరిధిలోని నిఘా నేత్రాలు పనిచేయడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో దొంగతనాలు జరిగిన ఇంకా ఏమైనా జరిగినా తెలియడం లేదని అదే సీసీ కెమెరాలు ఉంటే ఏం జరిగినా వెంటనే తెలుస్తుందని గతంలో మాజీ సర్పంచ్ సొంత నిధులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారని ఇప్పుడు సర్పంచులు లేకపోవడంతో సీసీ కెమెరాలను పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. సీసీ కెమెరాలు పనిచేయడం లేదని గ్రామ కార్యదర్శి తెలియదా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ దగ్గర స్తంభాలకు వేలాడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే గ్రామ కార్యదర్శి స్పందించి వెంటనే సీసీ కెమెరాలు రిపేర్ చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తెలంగాణ కళాకారునికి మహేశ్వరం ఎమ్మెల్యే చేయూత

మహేశ్వరం, జనవరి 31,(ప్రజా కలం)

తెలంగాణ సాధన పోరాటంలో ప్రజానాట్య మండలి కళాకారుల ప్రముఖ భూమిక పోషించిన విషయంలో ఏ మాత్రం సందేహం లేదు తెలంగాణ సాయుధ పోరాటంలో కళాకారులు ఎంతో కష్టపడ్డారు మహేశ్వరంలో ప్రజా నాట్యమండలి కళాకారునికి ఆమె పెట్టుకున్న ఆర్జీకి చేయుతను అందిస్తామని ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించారు కళాకారునికి తండ్రి కుమారు తెలిపారు. ఒక కళాకారుని సాయి చందన్ అభ్యర్థనకు సపోర్ట్ చేస్తూ ఇన్ని రోజులు ఎందుకు ఆలస్యం చేశారని అడిగారు ఆయన తెలంగాణ పోరాటంలో ప్రముఖ భూమిక పోషించిన కళాకారుని పాత్ర ఆమె అర్థం చేసుకున్నారని అందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్జీ పై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే జిల్లా కలెక్టర్ కు లెటర్ పంపిస్తారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారాన్ని సాయి చందన్ తండ్రి కుమార్ తెలిపారు.

# సమసమాజ నిర్మాణం కోసం గద్దరన్న పాటుపడ్డారు

- బీదత్వం లేని కుటుంబాలుగా మారాలని ఆకాంక్షించారు.
- తుక్కుగూడలో జరిగిన గద్దర్ జయంతి ఉత్సవాల్లో కేఎల్ఆర్

మహేశ్వరం, (ప్రజా కలం)



ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమం చేసి... రాజ్యాధికారం సాధ్యమని భావించే గద్దరన్న కాంగ్రెస్ లో చేరారని కేఎల్ఆర్ అన్నారు.

దివంగత నేత, గాయకుడు గద్దర్ గారి జయంతి ఉత్సవం సందర్భంగా తుక్కుగూడ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ సాంస్కృతిక బృంద కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సమసమాజం అభివృద్ధి చెంది బీదత్వం లేని కుటుంబాలుగా మారాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఓటుహక్కుతో మార్పు సాధ్యమని ఆఖరి జీవితంలో కాంగ్రెస్ లో చేరారని కేఎల్ఆర్ తెలిపారు. గద్దరన్నకు ఆరోగ్యం బాగోలేక పోతే ఆపరేషన్ కోసం వెంటనే ఆస్పత్రిలో జాయిన్ కావాలని సూచించినట్లు కిచ్చెన్న గుర్తు చేసుకున్నారు.

ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గద్దర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించటం గొప్ప విషయమన్నారు కేఎల్ఆర్ గద్దరన్న మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేపా భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ , జానకిరామ్ , శివగళ్ళ యాదయ్య, కోటగాళ్ల రాజ్ కుమార్

## కేఎల్ఆర్ చేతుల మీదుగా వినత పత్రం అందుకున్న సేవాదళ్ అధ్యక్షుడు గద్ద గూటి హరికృష్ణ ముదిరాజ్



మహేశ్వరం, జనవరి 31, (ప్రజా కలం)

మహేశ్వరం నూతన సేవాదళ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గద్ద గూటి హరికృష్ణ ముదిరాజ్ ఎన్నికైన శుభ సందర్భంగా శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కే ఎల్ ఆర్ ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కే ఎల్ ఆర్ మాట్లాడుతూ ఇంకా గొప్ప గొప్ప పదవులు సంపాదించుకోవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మంచి నాయకుడిలా పేరు సంపాదించుకోవాలని. సేవాదళ్ అధ్యక్షుడు గద్ద గూటి హరికృష్ణ ముదిరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేప భాస్కర్ రెడ్డి, కాకి ఈశ్వర్, బంగారు గళ్ళ లాజర్, చాకలి యాదయ్య, ఇజ్రాయిల్, ఆవుల యాదయ్య, మంత్రి బాలరాజ్, నేనావత్ రాజు నాయక్, ఒత్తుల వెంకటేష్, స్వర్ణ గంటి సుభాష్, ఇంద్రకంటి వెంకటేష్, రాజు, వెయ్యాల నరసింహ, సేవ్య నాయక్, నరసింహ చారి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు. వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# 'రైతు సదస్సును విజయవంతం చేయండి'

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01 (ప్రజా కలం)

ఎన్ సిఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేస్తూ 5వ తేదీన జరిగే రైతు సదస్సును విజయవంతం చేయాలని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. నిజామాబాద్ ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5న ఈ సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.

# ఆదిత్య హృదయ స్తోత్ర పఠనంలో రికార్డు

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01 (ప్రజా కలం)

ఆదిత్య హృదయ స్తోత్రం చదవడంలో నిజామాబాద్కు చెందిన సహాన్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించినట్లు తెలుగు వెలుగు సమాఖ్య కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. 31 శ్లోకాలు గల ఆదిత్య హృదయ స్తోత్రమును 2వ తరగతి చదువుతున్న సహాన్ కేవలం 3 నిమిషాలు 24 సెకన్లలో స్వర యుక్తంగా చదివి జాతీయ స్థాయి రికార్డు సాధించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 3న రైల్వే స్టేషన్ రోడ్డు గీత భవనంలో ఆశీర్వాద సభ ఉంటుందన్నారు.






# ఫేక్ యాప్తో మోసం.. ఇద్దరి అరెస్ట్ ఫేక్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01 (ప్రజా కలం)

యాప్లో (app) ఆఫర్ల పేరిట అమాయకులను మోసం చేస్తున్న షేక్ అమిర్, సయ్యద్ ఇమ్రాన్ అలీ అనే ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శనివారం ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి వివరాలు వెల్లడించారు. ఎమ్జిఐ (MGI) యాప్ పేరుతో దాదాపుగా 12 మంది బాధితుల నుంచి రూ. 2.40లక్షల నగదును కాజేశారని పేర్కొన్నారు. ఇలాంటి యాప్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కేసు ఛేదనకు కృషి చేసిన పోలీసు అధికారులను ఎసిపి గారు అభినందించారు.

# మునిసిపల్ భేటీలో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మున్సిపల్ సమావేశ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ మున్సిపల్ సమావేశం అంటే ప్రజలందరికీ ఉపయోగపడేది కనుక ప్రతి ఒక కౌన్సిలర్ మున్సిపల్ సమావేశానికి హాజరు కావాలి. వైసిపి కౌన్సిలర్లు ఎందుకు గెలిచారో వారికె అర్థం కావడం లేదు ప్రజల సమస్యలు తెలుసుకోవాలంటే సమావేశానికి హాజరు కావాలి కదా అని అన్నారు.వైసీపీ నాయకుడు ఎవరో చెబుతున్నారు అంట ఎమ్మెల్యే వస్తే మున్సిపల్ సమావేశానికి వెళ్లొద్దని. రాకుంటే నాకేమీ పోయేదేమీ లేదు. నేను చేసేది నేను చేస్తాను. ప్రజల్లో మొహం కూడా చూపించుకో లేకుండా తిరుగుతారని అన్నారు. మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లకి ఏ సమస్య ఉన్న నాతో చెప్పుకోమని కచ్చితంగా సంబంధిత మంత్రులతో మాట్లాడి చేపిస్తానని ప్రజలెవరు ఇబ్బంది పడకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఆళ్లగడ్డ పట్టణంలోని రెండు స్టేడియంలను విజిట్ చేసాను. షాప్ చైర్మన్ రవి నాయుడు ఐదు కోట్ల నిధులతో ఈ రెండు స్టేడియాలను డెవలప్మెంట్ చేయాలని కమిషనర్ కు చెప్పారు. టిట్కో గృహాలు చాలా వరకు దెబ్బ తిన్నాయి. ఎలక్షన్ క్యాంపెయిన్ లో కూడా నేను వెళ్లి చూసాను. వర్షాకాలంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వాటిని సరిచేసి టిట్కో గృహాల్లో కూడా కొన్ని గృహాలు మిగిలి ఉన్నాయి. వాటిని ప్రజలకు చేరవేసేలాగా చూస్తానని హామీ ఇచ్చారు. బీసీ కార్పొరేషన్ లోన్స్ ప్రభుత్వం ఇప్పుడు విడుదల చేసింది. అర్హులైనవారు ఈ లోన్ కి అప్లై చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే సూచించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి

కరీంనగర్ : వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ లో జెండా ఊపి హెల్మెట్ ర్యాలీని రోడ్ సేఫ్టీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం గీతా భవన్ వద్ద ఉన్న సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అతివేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడవద్దు అన్నారు. వాహనదారులు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు.

# విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఇంకా మెరుగవుతాయి

హైదరాబాద్ : అమెరికా యూనివర్సిటీలలో విద్యను అభ్యసిస్తున్న, విద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యుఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ ఫ్రాంక్ టెలుటో అన్నారు. బంజారా హిల్స్ లోని హయత్ ప్లేస్ హోటల్లో గ్లోబల్ ట్రీ సంస్థ ఆధ్వర్యంలో అమెరికా ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫ్రాంక్ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రంప్ అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత కొత్తగా వచ్చిన నిబంధనలు ఏమీ లేవని పాత నిబంధనలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు క్యాంపస్ లోపల వచ్చే పార్ట్ టైం ఉద్యోగాలు లీగల్ అని, క్యాంపస్ బయట చేసే ఉద్యోగాలు లీగల్ కాదని ఈ నిబంధనను మాత్రమే కఠిన తరం చేస్తున్నారని అన్నారు.

# కోమటిరెడ్డికి మైనస్‌లే ఎక్కువ..



నల్గొండ : కాంగ్రెస్ లో ప్రజాస్వామ్యం పాళ్లు ఎక్కువ. అందులోనూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి నేతలకు మరింత స్వేచ్ఛ ఎక్కువ. కోమటిరెడ్డి నిత్యం సంచలనాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయారు. వివాదాల అంచునే ఆయన నడుస్తుంటారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీరు అందరికీ తెలిసిందే. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా ఎవరికీ ఆశ్చర్యం కలగక మానదు. అలాగే ఆయన చేసే వ్యాఖ్యలు కూడా పెద్దగా సంచలనం అనిపించదు. ఒకరకంగా ఆయన కామెంట్స్ ను పట్టించుకోవడం క్యాడరే మానేసింది. ఎందుకంటే..కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏదో ఆశించి చేసే వ్యాఖ్యలుగానే అందరూ చూస్తారు. అందుకే ఆయన తీసుకునే నిర్ణయాలు,చేసే వ్యాఖ్యలపై కార్యకర్తల నుంచి నేతలు సహా ఎవరూ సీరియస్ గా తీసుకోరు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి చేసిన కామెంట్స్ నేరుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. అయినా పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు. ఆయనింతేలే అన్నట్లు పార్టీ నేతలు కూడా వ్యవహరిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడులో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ తమ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు న్యాయం చేయలేకపోతున్నామని తెలిపారు. సక్రమంగా పథకాలు అమలు చేయలేకపోతున్నామని, లబ్దిదారులు కూడా అదే అభిప్రాయంతో ఉన్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనడం అక్కడ ఉన్న కాంగ్రెస్ నేతలను విస్తుబోయేలా చేసింది. గత కేసీఆర్ ప్రభుత్వమే బాగుందంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కితాబివ్వడం కూడా చర్చనీయాంశమైంది. గ్రామ సభల్లో జనం తిరగబడుతున్నారని, అధికారులను నిలదీస్తున్నారని, ప్రభుత్వాన్ని తిడుతున్నారని కూడా వ్యాఖ్యానించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసమే ఈ రకమైన వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకంటే త్వరలో తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణ జరగనున్న నేపథ్యంలో తనకు కేబినెట్ లో చోటు కావాలని ఆయన గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఆయన తొలుత కాంగ్రెస్ లో ఉండి రేవంత్ రెడ్డికి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చినప్పుడు వ్యతిరేకించి బయటకు వచ్చారు. మునుగోడు ఎమ్మెల్యేగా కూడా రాజీనామా చేశారు. తర్వాత ఆయన బీజేపీలో చేరి మునుగోడు ఉప ఎన్నికలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అప్పట్లో కాంట్రాక్టుల కోసమే ఆయన బీజేపీలో చేరినట్లు పెద్దగా ప్రచారం జరిగినా, ఆయన మాత్రం కాంగ్రెస్ అధినాయకత్వాన్ని వ్యతిరేకించి రాజీనామా చేశారు. . అందువల్ల ఆయనను కేబినెట్ లో తీసుకునే విషయంలో ఇటు రేవంత్ కాని, అటు హైకమాండ్ కానీ సుముఖంగా ఉండే అవకాశం లేదు. దీంతో పాటు ఇప్పటికే నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉండగా మూడో వ్యక్తికి, అదే జిల్లాకుచెందిన ఒకే కుటుంబానికి రెండు పదవులు ఇస్తారా? అన్న అనుమానం కూడా లేకపోలేదు. కేబినెట్ విస్తరణలో మరో ఆరుగురికి అవకాశం ఉంటుంది. అందులో సామాజికవర్గం పరంగా చూసుకున్నా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మైనస్ గా మారనుంది. అదే సమయంలో నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేకపోవడంతో అక్కడి నుంచి ఇద్దరికి చోటు కల్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి రాదన్న ఫ్రస్టేషన్ లోనే ఈ రకమైన కామెంట్స్ చేస్తున్నారంటూ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

# స్కూళ్లలో ఏఐ టెక్నాలజీ


హైదరాబాద్ : సంచలన నిర్ణయాలతో పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ప్రోత్సహించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్న రేవంత్ రెడ్డి.. ఆయా రంగాల్లో ఏఐ టెక్నాలజీని సమర్థవంతంగా వాడుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే.. పాఠశాల విద్యలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. విద్యార్థులకు పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించాలన్న లక్ష్యంతో.. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఇన్షియేటివ్స్ టూల్స్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని విద్యాశాఖ నిర్ణయించింది.ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ మెరుగుపర్చేందుకు ఏఐని వినియోగించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా.. బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ ఫౌండేషన్ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం సందర్శించింది. విద్యా రంగంలో డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థుల్లో విద్యాపరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్– ఫౌండేషన్ అగ్రగామిగా ఉండటం గమనార్హం.ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిశా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తోంది.విద్యారంగంలో చేపట్టాల్సిన పలు ఇన్షియేటివ్‌లపై ఎక్ స్టెప్ ఫౌండేషన్ ప్రతినిధులతో తెలంగాణా విద్యా శాఖ ప్రతినిధి బృందం చర్చించింది. ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం ఉందని ఫౌండేషన్ ప్రతినిధులు వివరించారు. ఏఐ ఆధారిత టూల్స్, ప్లాట్‌ఫామ్స్ ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిగత స్థాయిలో విద్యా ప్రమాణాలు, అభ్యాస పద్ధతులను మరింతగా మెరుగుపర్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు.. పాఠశాల గదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించేందుకు ఉపాధ్యాయులకు డిజిటల్ పద్ధతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించనున్నట్టు తెలిపారు.ఎక్ స్టెప్ –ఫౌండేషన్‌ను సందర్శించిన రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం.. 2024లో కేరళలో పర్యటించి.. అక్కడి ప్రభుత్వం విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్ధతులను పరిశీలించిన విషయం తెలిసిందే. కేరళ ప్రభుత్వం కూడా రాష్ట్ర పాఠశాల విద్యలో ఏఐ టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించుకుని మెరుగైన విద్యా ప్రమాణాలను సాధించిందని అధికారులు గుర్తించారు. దీంతో.. అక్కడ అమలు చేస్తున్న కొన్ని పద్ధతులను తెలంగాణలో కూడా ప్రవేశపెట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో.. ఎక్ స్టెప్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ ఏఐ ఆధారిత విద్యను ప్రవేశపెట్టడానికి తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను రూపొందిస్తోంది. ఈ విధానం అమల్లోకి వస్తే.. ఇది విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్టవుతుంది.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్

భద్రాద్రి : హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ లో 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఎస్పీకి వివరించారు.అనంతరం ఎస్పీ మట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని,భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు.ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు.అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని తెలిపారు.అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు.నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు.ఈ డీ–మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. పోలీస్ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి మెడల్స్ అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు శాఖలో పనిచేస్తూ విశిష్ట సేవలందించిన పోలీస్ అధికారులు సిబ్బందికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాకు చెందిన 260 మందికి శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మెడల్స్ ను అందజేశారు.పోలీసు శాఖలో వారి సేవలకు గాను విభాగాల వారీగా కఠిన సేవా,ఉత్తమ సేవా,సేవా పతకాలతో పాటు యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ పేరెడ్ మైదానం నందు అందించడం జరిగింది.

# గ్రేటర్ మేయర్ విజయలక్ష్మికి షాక్..

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఎప్పుడు ఏదో ఒక వివాదంలో ఉంటూనే ఉన్నారు. గత ప్రభుత్వంలో మేయర్‌గా ఎన్నికైన ఆమె బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గ్రేటర్ సమావేశాలు జరిగిన ప్రతిసారి సభ్యులపై నోరుజారడంతో అనేకసార్లు వివాదంలో చిక్కుకున్నారు. కాగా మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్‌పై బీఆర్ఎస్ అవిశ్వాసం పెట్టాలని ఇప్పటికే నిర్ణయించింది. అయితే తాజాగా విజయలక్ష్మికి మరో షాక్ తగిలింది. వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన స్థలాల క్రమబద్ధీకరణపై హైకోర్టులో పిల్ దాఖలైంది. బంజారాహిల్స్‌లోని ఎన్బీటీ నగర్‌లో ఉన్న కోట్ల విలువ చేసే భూములను.. జీవో నెం.56 ద్వారా విజయలక్ష్మి తండ్రి ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు కె.కేశవ రావు కుటుంబ సభ్యులకు కేటాయించడాన్ని సవాలు చేస్తూ రఘువీరా రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ కేసులో కేశవరావు కూతురు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, జీపీఏ హోల్డర్ కవిత, రెవెన్యూ అధికారులను ప్రతివాదులుగా చేర్చారు. కాగా గత ప్రభుత్వం వారి కుటుంబానికి కేటాయిస్తూ జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేస్తూ.. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని పిటిషనర్ తన వ్యాజ్యంలో కోరారు. దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ విచారణ చేపట్టారు. అయితే కౌంటర్ దాఖలు చేయడానికి ప్రతివాదుల తరపున న్యాయవాదులు కొంత గడువు కోరడంతో తదుపరి విచారణ వచ్చే నెల 27 కు వాయిదా పడింది.ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి, ఆమె తండ్రి కేశవరావులు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ పనిచేశారు. కేశవరావు రాజ్యసభ సభ్యుడిగా, పార్టీ ప్రధానకార్యదర్శిగా పనిచేయగా, విజయలక్ష్మి మేయర్‌గా పనిచేశారు. దాంతో నాటి ప్రభుత్వంతో ఉన్న అనుబంధంతో సదరు భూములకు సంబంధించి ప్రభుత్వంతో జీవో జారీ చేయించుకున్నారు. రాష్ట్రంలో అధికార మార్పుతో వారిద్దరూ కాంగ్రెస్‌లో చేరడంతో ప్రస్తుతం ఆ భూములను ఎలాగైన వారికి దక్కకుండా చేయాలని ప్రతిపక్ష నేతలు ప్రయత్నిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. అందులో భాగంగానే ప్రజావ్యాజ్యం వేశారంటున్నారు. మేయర్ విజయలక్ష్మి మొదటినుంచి కూడా వివాదాల చుట్టే తిరుగుతున్నారు. తాజాగా ఆమెపై అవిశ్వాసం పెట్టే దిశగా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. ఈ విషయమై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు కూడా. త్వరలోనే గ్రేటర్‌లోని ఎమ్మెల్యేలు సమావేశమై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. వాస్తవానికి వారం క్రితమే ఈ సమావేశం జరగాల్సి ఉండగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోదరి అకాలమరణంతో సమావేశం వాయిదా పడింది. త్వరలోనే తిరిగి సమావేశమై అవిశ్వాసంపై బీఆర్ఎస్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అవిశ్వాసం నెగ్గుతుందా లేదా అన్న విషయం పక్కనపెడితే విజయలక్ష్మి పై అవిశ్వాసం పెట్టి తీరాల్సిందే అన్న నిర్ణయంతో బీఆర్ఎస్ ఉంది. అయితే ఎంఐఎం అవిశ్వాసానికి మద్దతు తెలిపితే కొంతవరకు విజయలక్ష్మికి ప్రతికూలత ఏర్పడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ భూమి వ్యవహారం ఎక్కడికి దారితీస్తుంటే త్వరలోనే తేలనుంది.



# విద్య, ఆరోగ్యంపై ప్రజా ప్రభుత్వం దృష్టి

బేగంపేట : ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, ఆరోగ్య రంగాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది.. ఈ రంగాల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆయన బేగంపేటలోని సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

విద్య పై పెట్టుబడి మూలంగా గొప్ప మానవ వనరులు రాష్ట్రంలో అభివృద్ధి చెందుతాయి ఫలితంగా ప్రపంచాన్ని ఏలే శక్తి తెలంగాణ కు దక్కుతుందని ఆయన అన్నారు. విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఒక్కో పాఠశాలను 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నామని ఇప్పటికే 60 స్కూళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామని తెలిపారు.

మహిళలకు విద్యను అందిస్తే ఆ ఫలితం కేవలం ఆమెకే కాకుండా కుటుంబానికి.. సమాజానికి మేలు జరుగుతుందని వివరించారు. కుటుంబ వ్యవస్థ దేశానికి బలం.. ఆ కుటుంబ వ్యవస్థను నడిపించే శక్తి అమ్మ, భార్య, సోదరీ రూపంలో ఉన్న మహిళ అని అభివర్ణించారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని మహిళల అభివృద్ధికి అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా బడ్జెట్లో నిధులు కేటాయిస్తున్నామని వివరించారు, వారికి చదువు, ఉద్యోగ అవకాశాలు మెండుగా లభించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి పేరిట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని.. విద్యార్థినీలు కళాశాలలకు వెళ్లేందుకు, మహిళలు ఉచితంగా పని ప్రదేశాలకు వెళ్లేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని.. వీటితో రాష్ట్ర ప్రభుత్వం ఆగిపోదని తెలిపారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో 1,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు. సహజంగా వీటిని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తారు అందుకు భిన్నంగా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఇందిరమ్మ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు కేటాయిస్తుందని తెలిపారు.

సోలార్ విద్యుత్ లో పెట్టుబడుల కోసం బ్యాంక్ లింకేజీ ఇప్పించడం, మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేయడం మహిళలకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఈ తరహా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పథకం దేశంలోనే గొప్ప పథకంగా అభివర్ణించారు.

రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దబోతున్నామని వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని, వారి తరపున వడ్డీని ఆర్థిక శాఖ చెల్లిస్తుందని వివరించారు.

ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ కు ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన ఇందిరాగాంధీ మహిళలు ఏ పనినైనా చేయగలరని నిరూపించారని తెలిపారు. 1959లో 15 మంది విద్యార్థినీలతో ప్రారంభమైన సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల ప్రస్తుతం 3000 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమని, ఈ కళాశాలలో చదివిన విద్యార్థినిలు గొప్ప ప్రతిభను కనబరుస్తున్నారని అభినందించారు.

# ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించండీ

తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని గృహాల వద్ద, వాణిజ్య సముదాయాల్లోను ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని కమిషనర్ మౌర్య పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 33 వ వార్డు స్కావెంజర్స్ కాలని, రైల్వే కాలని, తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ దూది కుమారి, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి తనిఖీలు నిర్వహించారు. వార్డులోని ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లోని గృహాలకు, వాణిజ్య సముదాయాలకు ప్రతి రోజు వాహనాలు వెళ్లి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా తమ సిబ్బందికి అందించాలని అన్నారు. దుకాణాల వద్ద చేత బుట్టలను పరిశీలించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ప్రతి ఒక్కరు చెత్త బుట్టలు వాడాలని అన్నారు. మురుగు కాలువలు మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# కేంద్ర బడ్జెట్.. పూర్తిగా ఉత్తరాది బడ్జెట్ ల ఉంది



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 01:
జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా ఉత్తరాది బడ్జెట్ లాగా ఉంది. బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు భారీ కేటాయింపులు చేసి ఆదాయం ఇచ్చే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసారు. నిజామాబాద్ జిల్లా లోని ఆర్మూర్ నుంచి నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ వరకు రైల్వే లైన్ కు పైసా ఇవ్వలేదు. గల్ఫ్ కార్మికుల కోసం పాలసీ ఏర్పాటు చేయలేదు. ఇక ఆర్భాటం చేసిన పసుపు బోర్డుకు నిధులు ఇవ్వలేదు. ఇది పూర్తిగా కార్పొరేట్ శక్తులకు మేలు చేసే బడ్జెట్.



# రాయపోల్ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు అయ్యగల్ల రవి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 01.
రాయపోల్ మండలం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీ ని జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మైస రాములు, జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు చేబర్తి యాదగిరి ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ రాయపోల్ మండల అధ్యక్షులు వడ్డేపల్లి గ్రామానికి చెందిన అయ్యగల్ల రవిని, ఉపాధ్యక్షులుగా మంతూర్ గ్రామానికి చెందిన బందారం సంతు, రాయపోల్ కు చెందిన మాసాన్ పల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా టెంకంపేట నర్సింలు, కొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లేశం, కోశాధికారిగా రాంసాగర్ గ్రామానికి చెందిన కొనింటి లక్ష్మణ్, సలహాదారులుగా ఉషనగల్ల శ్రీనివాస్ (ఆంధ్రప్రభ), మన్నె గణేష్ (ప్రజాకలం) తాజా మాజీ సర్పంచ్ రామొల్ల స్వామి, గజ్వేల్ రాంచంద్రం, ఉషనగల్ల నర్సింలు ఎన్నికయ్యారు. అనంతరం లక్ష డప్పులు, వేల గొంతకలు వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం నూతన మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ హక్కుల కోసం పోరాడుతూ మాదిగ జాతిని అందరిని ఏకం చేసి ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల సభకు మండలం నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మార్కండేయ జయంతి మహోత్సవాలు

గజ్వేల్:01 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )
గజ్వేల్ పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో శనివారం మార్కండేయ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతి కళ్యాణం వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో




పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, పాల్గొన్న సందర్భంగా వారికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాల అందజేశారు అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారామ్ మాట్లాడుతూ అందరికి మార్కండేయ స్వామి జయంతి శుభాకాంక్షలు తెలిపారు, మార్కండేయ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని, మార్కండేయ స్వామి బోధనలు అనుసరణీయం అని వారు చూపిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, గాడిపల్లి శ్రీనివాస్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, శివ భక్త మార్కండేయ స్వామి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు దొంతుల ప్రభాకర్, అధ్యక్షులు గడ్డమీది ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గాడిపల్లి విజయ్ కుమార్, కోశాధికారి ఆడెపు బాలచంద్ర, కార్యవర్గ సభ్యులు తుమ్మ శ్రీనివాస్, సూరం లింగం, స్వర్గం చంద్రం, నాయకులు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టు మృతి.

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01 (ప్రజా కలం)
నిజామాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ జర్నలిస్టు మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. నగరానికి చెందిన మహిపాల్ ఓ టీవీ ఛానల్లో





కెమెరామ్యాన్ పనిచేస్తున్నాడు. రాత్రి ఎడపల్లి మండలం ఠానాకాలన్కు వెళ్లి తిరిగి వస్తుండగా జానకంపేట అలీసాగర్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన మహిపాల్ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చేలా 'జూనియర్ అడ్వకేట్లను ప్రోత్సహించాలి'

## - హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు

## - కోర్టు భవనాల, న్యాయమూర్తుల నివాస సముదాయాల శంకుస్థాపన, భూమిపూజ





ఎల్లారెడ్డి ఫిబ్రవరి 01 ప్రజా కలం ప్రతినిధి :
గ్రామీణ ప్రాంతాల నుండి జూనియర్ అడ్వకేట్లు వచ్చేలా సీనియర్ న్యాయవాదులు, బార్ కౌన్సిల్ సభ్యులు ప్రోత్సహించాలని హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో జరిగిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కోర్టు ఆవరణలో నూతనంగా రూ. 25.2 కోట్లతో నిర్మించ తలపెట్టిన కోర్టు భవనాలతో పాటు న్యాయమూర్తుల నివాస సముదాయాల శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమంలో మరో హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎంతో నాణ్యతతో నిర్మించిన కట్టడం అన్నారు. ఈ కోర్టును 1936 లో నిర్మించిన ఇప్పటివరకు చెక్కుచెదరకుండా ఉండడం అప్పటి ఇంజనీర్ల నిర్మాణ శైలికి నిదర్శనం అన్నారు. ప్రస్తుతం నిర్మించ తలపెట్టిన కోర్టు భవనంతో పాటు న్యాయమూర్తుల నివాస సముదాయాలను సైతం గుత్తేదారు నాణ్యతతో పాటు ఎక్కువ కాలం మన్నేలా నిర్మించాలని సూచించారు. ప్రస్తుతం ఎటు చూసినా నాణ్యత లోపంతో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కాంట్రాక్టర్లు లాభాపేక్షతో పాటు మానవత్వం కూడా కలిగి ఉండాలన్నారు.

ఇప్పుడే వారు నిర్మించిన నిర్మాణాలు కట్టడాలు పది కాలాలపాటు చెక్కుచెదరకుండా ఉంటాయన్నారు. ఈ నిర్మాణంలో ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ ఇద్దరు రెండు కన్నుల వంటి వారని, వీరిద్దరూ సమన్వయంతో కలిసి పని చేసి నాణ్యమైన కోర్టు భవనాలను నిర్మించాలని ఆయన అన్నారు. అలాగే స్థానిక బార అసోసియేషన్ సభ్యులు నూతన అడ్వకేట్లు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం మరో హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్ట్ భవనం పురాతనమైనదైనా, ఇప్పటికి ఎంతో మన్నికగా ఉందన్నారు.

ప్రస్తుతం నిర్మించ తలపెట్టబోయే నూతన కోర్టు భవనాలను సైతం కాంట్రాక్టర్లు నాణ్యతతో నిర్మించాలని సూచించారు. అలాగే ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు ఆవరణలో విశాలమైన స్థలం ఉండడం శుభసూచకం అన్నారు. విశాలమైన కోర్ట్ స్థలాన్ని తాను ఎక్కడ చూడలేదు అన్నారు. నూతన కోర్టు భవన నిర్మాణాలకు, న్యాయమూర్తుల నివాస సముదాయాల శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం స్థానిక బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తులను, జిల్లా న్యాయమూర్తిని శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్ట్ న్యాయమూర్తి వరప్రసాద్, స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జి హారిక, బార్ కౌన్సిల్ స్టేట్ కమిటీ మెంబర్ రాజేందర్ రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దార్ చరణ్ సింగ్, మెదక్, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, హైదరాబాద్ లకు చెందిన న్యాయవాదులు, ఆర్ అండ్ బి ఈ నారాయణ, ఏ ఈ ఐశ్వర్య, స్థానిక డిఎస్పి శ్రీనివాసులు, సిఐ రవీందర్ నాయక్, ఎక్సైజ్ షాకీర్ అహ్మద్, ఎక్సైజ్ ఎస్సైలు, ఎస్ఐలు మహేష్, ఆంజనేయులు, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# యాప్ల ద్వారా ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరి అరెస్ట్

## వివరాలు వెల్లడించిన ఏసిపి



నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 01:
జిల్లా కేంద్రంలో ఎం జి ఐ- యాప్ ద్వార ప్రజలను మోసగిస్తున్న ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎసిపి రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ%ా%. ఆన్ లైన్ యాప్ (ఎంజీఐ) ద్వార 12 మంది నుంచి రెండు లక్షల యాభై వేల రూపాయలు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ నార్త్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మయ్య ల ఆధ్వర్యంలో కేసులు నమోదు చేసి విచారణ చేపట్టగా నగరంలోని ముజాహిద్ నగర్ కు చెందిన ఫోటోగ్రఫీ పని చేసే షేక్ అమీర్ అలియాస్ ఖలీల్, భర్కత్ పుర కు చెందిన డెలివరీ బాయ్ గా పని చేసే సయ్యద్ ఇమ్రాన్ అలీలను అదుపులోకి తీసుకోవడంతో కేసు కొలిక్కి వచ్చిందని ఏసీపీ తెలిపారు. ఆన్ లైన్ లో డబ్బులు సంపాదించడం ఎలా అని టెలిగ్రాం యాప్ లో వెతుకుతుండగా ( ఎంజి ఐ) యాప్ ద్వారా పెట్టుబడులు పెట్టాలని షేక్ అమీర్ ముందుగా తెలుసుకున్నారు, అతని ద్వారా సయ్యద్ ఇమ్రాన్ జాయిన్ అయ్యారని తెలిపారు. ఈ యాప్ ద్వారా ఇద్దరు కొందరిని మెంబర్ లుగా చేర్పించారని దాని కోసం నగరంలోని ముజాహిద్ నగర్ హష్మీ కాలనీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దానికి యాప్ నిర్వహకుల ద్వార డబ్బులు పొందిన ఇద్దరు చాలా మంది చేత పెట్టుబడులు పెట్టించారని తెలిపారు. స్కానర్ ద్వారా పెట్టుబడులు పెట్టించి వాటిని మళ్లీ వెనక్కి తీసుకోకుండా ఫ్రీజ్ చేసేవారని, ఆఫర్స్ డబ్బులు పొందాలంటే మళ్లీ పెమేంట్ చేయాలని మోసాలకు పాల్పడ్డారని తెలిపారు. ఎంజి ఐ యాప్ పర్చువల్ యాప్ ఐపి అడ్రస్ కాలిఫోర్నియాలోని లాస్ ఎంజిల్స్ నుంచి ఆపరేట్ చేస్తున్నట్లు, భారత్ లో శాలి వర్మ ఆపరేట్ చేస్తున్నట్టు చేసి ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. ఎంజి ఐ యాప్ లో ఒకరిని చేర్పించిన యాభై రూపాయల నుంచి 100 రూపాయలు లబ్ధి పొందుతారని మోసపూరితంగా రూ.80 వేల వరకు సంపాదించారని తెలిపారు. ఇద్దరు ఐదు నెలల కాలంలో యాప్ ద్వారా ప్రజలను మోసం చేయగా ప్రారంభదశలోనే ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఏసీపీ తెలిపారు. భధశలోనే ఇద్దరిని అరెస్టు చేసినట్టు ఎసిపి తెలిపారు.

# నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి: ఇంచార్జ్ పోలీస్ కమీషనర్

**నిజామాబాద్,**
**(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 01:**



నిజామాబాద్ ప్రజలు నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలని శనివారం నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సింధు శర్మ తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.ఎక్కువ శబ్దంతో డి.జె లను ఏర్పాటు చేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యం తో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జేల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదుపోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి. ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు, సౌండ్ సిస్టమ్లు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి. 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమానికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ అనుమతి తీసుకోవాలి. మాల్స్, సినిమా ధియేటర్స్, హోటల్స్ ఎగ్జిబిషన్, బిజనెస్ ప్రదేశాల వద్ద ప్రజలకోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి.ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలి. డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకో-వడం జరుగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరయినా ప్రజా ప్రయో జనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనాధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చేముందు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండిఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. నిజామాబాద్ జిల్లాలో ఎ (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి ధియేటర్లను అనుమతించరాదు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు పిల్లల పట్ల అసభ్యకరమైన, వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తనను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినయోగదారులకు ముఖ్యంగా మహిళలు పిల్లలకు చికాకు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశా లు జారీచేయడం జరిగింది. నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించిన యెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి,నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలకు /ఎస్.ఐ,లకు నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూశర్మ, ఐ.పి.యస్. అధికార ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఈ ఉత్తర్వులు ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 15వ తేదీ వరకు అమలులో ఉంటుందని ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించాలని ఇన్చార్జి సిపి తెలిపారు..

# మధ్యాహ్నం భోజనం పరిశీలన..



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఫిబ్రవరి 01
కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శనివారం ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల కోసం వండి సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యత కూడిన భోజనాన్ని అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. మధ్యాహ్న భోజనం కోసం అందించే సరుకుల్లో నాణ్యత లోపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.అనంతరం ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించారు.తరగతి గదులను సందర్శించిన ఎంపీడీవో శ్రీనివాస్ విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సున్నం శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ ఫిబ్రవరి 01 ప్రజాకలం:

వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు కుంభం ట్రస్ట్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలంతా సద్వినియోగపరుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి అన్నారు. శనివారం ఆయన వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఉచిత వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు వలిగొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర జిల్లా ఉన్నత పాఠశాలలో కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ శంకర కంటి ఆసుపత్రి అదేవిధంగా ఫినిక్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని,ఈ కంటి వైద్య పరీక్షను మండల ప్రజలంతా సద్వినియోగపరచుకొని అవసరమైతే శంకర కంటి ఆసుపత్రి వారి నానక్ రామ్ గూడకు తీసుకెళ్లి కంటి ఆపరేషన్ ఉచితంగా చేయిస్తార న్నారు.ఈ వైద్య శిబిరాన్ని మండల ప్రజలు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కంకల కృష్ణయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఒక్కడు స్వామి,యూత్ మండల అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్, చిలుగురి సత్తిరెడ్డి,కల్కూరి చంద్రయ్య,దుడ్డు రమేష్,భైరు సైదులు,చెవ్వ మధు, నాగరాజు, మల్లం ఉపేందర్,కల్కూరి విక్రమ్,మైసొల్ల వినోద్,ఏదురు గట్ల రవి,మల్లం సాయి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వలిగొండ ఫిబ్రవరి 1 ప్రజాకలం:మండల కేంద్రానికి చెందిన బండారి శ్రావణి ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందడంతో వారి ఆస్పత్రి ఖర్చులు నిమిత్తం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 29,500 రూపాయల చెక్కును శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుంభం వెంకటపాపి రెడ్డి,మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య,మండల సీనియర్ పార్టీ నాయకులు బత్తిని లింగయ్య,సత్యనారాయణ,చిలుకూరి సత్తిరెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్,మార్కెట్ డైరెక్టర్ తిరుపతయ్య,మత్స్యగిరి గుట్ట ధర్మకర్త అమరేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సాయి,రవీందర్,మైసోళ్ళ యాదగిరి,కీర్తి రమేష్,మైసోళ్ళ వినోద్,వెంపటి మచ్చగిరి, ఎదురుగట్ల రవి,తదితరులు పాల్గొన్నారు



# రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ మిథిలా నగర్, ఆర్, కే లేఔట్ లోని విష్ణు ప్రియ ఎనక్లేవ్ లో సీసీ రోడ్ మరియు డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 12,00,000 రూ మరియు డ్రైనేజీ నిర్మాణానికి 63,00,000 రూ మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... అభివృద్ధి పనులు చేసేందుకు తమ వంతు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, NMC అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి .లాయక్, ఖాజా, అజయ్, హరికృష్ణ రెడ్డి, సంతోష్, అనిల్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలతో మమేకమైతు శాంతి భద్రతలు నిర్వహిస్తాం:సిఐ గడ్డం మల్లేష్.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

నిరంతరం ప్రజలతో మమేకమైతు శాంతి భద్రతలు నిర్వహిస్తామని జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ పేర్కొన్నారు. శనివారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నందు మేమందరం ఒక టీం అనే నినాదంతో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలాంటి కేసునైనా సమర్థంగా, సమన్వయంగా చేదిస్తూ ప్రజలకు మంచి శాంతి భద్రతలు అందించడానికి మేమంతా ఒకే టీం అనే నినాదాన్ని తెలియజేస్తూ టీ మొత్తం ఒకే రకమైన టీషర్ట్ వేసుకొని ఈ యొక్క స్ఫూర్తిని తన టీమ్ తో నింపడానికి ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల్లో మంచి నమ్మకం నిలబెట్టేందుకు వినూత్న కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగల డప్పుల మహా ప్రదర్శనతో ప్రభుత్వం దిగి రావాలి



## :కొలెపాక వెంకట్ మాదిగ

## లక్షల డప్పులు, వేల గొంతుకలను జయప్రదం చేయండి:డప్పు రామస్వామి

### జగద్గిరిగుట్టలో ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 7న ఎల్బీ స్టేడియం వద్ద జరిగే లక్ష డప్పులు.. వేల గొంతుకల ప్రదర్శనలో మాదిగలు వర్గీకరణకు అనుకూలంగా ఉన్న యావత్ ప్రజానీకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేలా దిగ్విజయం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఎంజెఎఫ్ నాయకులు కొలెపాక వెంకట్ మాదిగ ప్రదర్శనకు తరలి వెళ్లేందుకు తన వంతుగా 10 డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... న్యాయమైన ఎస్సీ వర్గీకరణపై 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ ను కొంతమంది వర్గీకరణ వ్యతిరేక శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఈనెల 7న నగరంలో జరిగే మహా పదర్శనకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. అంతకు ముందు భారీగా ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం డప్పు రామస్వామి, ఎంజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జాతీయ నాయకులు ముక్కర్ల లాలయ్య, మేడ్చల్ జిల్లా కన్వీనర్ జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పి.గణేష్, నాగేశ్వర్ రావు, శ్రీశైలం, రాగల ఆనంద్, డి. రమేష్, రవీందర్, స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు దేశపాక లింగయ్య, బి. యాదగిరి, అల్వాల భాస్కర్, డి.మల్లేష్, అనిల్ చెవిటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు రూపకల్పనలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం

## :ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎస్ఎన్ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన "శ్రీ వేదంతా పబ్లిక్ స్కూల్" అన్యూవల్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, శ్రీధర్, ఆర్.కె.సింగ్, సురేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...విద్యార్థులు విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అంతేకాక విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేత సింగ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

## విశ్వ విద్యాలయాలను విధ్వంసం చేసే యూజీసీ మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్యన్ మూర్తి

భూదాన్ పోచంపల్లి
జనవరి 01,(ప్రజా కలం ప్రతినిధి)

విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్, కొఠారి కమిషన్ ప్రకారం విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్లో 10% నిధులు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని, విశ్వవిద్యాలయాల్లో సంస్కరణల పేరుతో "యూజీసీ" రూపొందించిన ముసాయిదా అమల్లోకి వస్తే విశ్వవిద్యాలయాలు కేంద్ర ప్రభుత్వం గుప్పిట్లోకి వెళ తాయని రాష్ట్రాల యొక్క హక్కులను హరించడానికే కేంద్రం ప్రభుత్వం ఈ ముసాయిదా తీసుకవచ్చిందని దీన్ని వెనక్కీ తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి డిమాండ్ చేశారు శనివారం రోజున ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభల రెండో రోజు ప్రతినిధుల సభ పోచంపల్లి మండలంలోని ముక్తాపూర్ లో ఎన్ఆర్ఎం గార్డెన్లో నిర్వహించడం జరిగింది, ముందుగా మహాసభ ప్రారంభ సూచికంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన జెండాను ఎస్ఎఫ్ఐ జెండాను జిల్లా అధ్యక్షులు చింతల శివ ఆవిష్కరించడం జరిగింది, అమరవీరులైనటువంటి భగత్ సింగ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించి మహాసభను ప్రారంభించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టండి బడ్జెట్లో విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కొఠారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని చెబుతుంది కానీ విద్యా రంగంనీ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా ప్రతి సంవత్సరం విద్యారంగానికి బడ్జెట్లో తగ్గిస్తూ





వస్తున్నదాని, యుజిసి గైడ్ లైన్స్ పై ఇప్పటికే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయి తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే యూజీసి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూన్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే వర్సిటీల్లో ధ్వంసం అయితాయని అన్నారు.దీని వలన ముఖ్యంగా విసి ల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదు. ప్రస్తుత విధానం ప్రకారం, వీసీల నియామకాలకు తొలుత ప్రభుత్వం నుంచి ఒకరు, యూనివర్సిటీ నుంచి ఒకరు, యూజీసీ నుంచి మరో కరు సభ్యులుగా సెర్చ్ కమిటీలు ఏర్పాటు చేస్తారు. సెర్చ్ కమిటీ జాబితాను ప్రభుత్వానికి పంపిస్తుంది వాటిని పరిశీలించిన తర్వాత ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంపిస్తుంది. గవర్నర్ ఆమోదం తర్వాత వీసీని నియమిస్తూ నోటిఫికే షన్ జారీ చేస్తారు. కానీ, తాజా ముసాయిదా ప్రకారం.. వీసీల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర ఉండదు. గవర్నర్ వీసీని ఎంపిక చేస్తారు. ఇక వీసీలుగా ఎవరిని నియమించాలనే విషయం లోకూడా యుజిసి మార్పులు చేయాలని నిర్ణయించింది. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం, వీసీ పోస్టుకు అర్హత సాధిం చాలంటే కనీసం 10 ఏళ్ల పాటు ప్రొఫెసర్ గా పనిచేసిన అనుభవం ఉండాలి. కానీ, ముసాయిదాలో దీన్ని తొలగించారు. వీసీ కోసం పారిశ్రామికవేత్తలతో పాటు,వివిధ నైపుణ్యం మేధావులు, పరిశోధనా ప్రతినిధులు, పాలనా అనుభవం ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. అంటే వర్సిటీల్లో పనిచేయనివారు, ప్రొఫెసర్లు కానివారు ఎవరైనా వీసీలుగా ఎంపికయ్యే అవకాశం ఉంది ఇది వాళ్లకు అనుకూలమైన వ్యక్తులను వి సీ లాగా నియమించే కుట్ర ఉందని అన్నారు. దీనితో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల నియామకాల్లో మార్పులు. ప్రస్తుతం ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే ఒకే సబ్జెక్టులో పీజీ, పీహెచ్డీ చేసి ఉండాలి. తాజా ముసాయిదా ప్రకారం.. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, పీహెచ్ డీ చేసిన సబ్జెక్టుతో సంబంధం లేకుండా ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాదించే అవకాశం ఉంది. ఇప్పటికే వాళ్లకు అనుకూలమైన వ్యక్తులతో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తున్నారని అన్నారు.అదేవిధంగా సిలబస్ మార్పులు కూడా జరుగుతాయని,యూజీసీ ముసాయిదా ద్వార వర్సిటీలను తమ ఆధీనంలోకి తీసుకొనే దిశగా కేంద్ర ప్రభుత్వం కుట్ర దాగి ఉందని అన్నారు. ఈ గైడ్ లైన్స్ వెనక్కి తీసుకోనే వరకు ఎస్ ఎఫ్ ఐ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ పొరటంలో విద్యార్థులు,ప్రొఫెసర్ లు,భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దామెర కిరణ్, జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట్ల శివాని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు మాజీ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ రైతు సంఘం జిల్లా నాయకులు కూడా రామచంద్రారెడ్డి పగిల లింగారెడ్డి, గూడూరు అంజిరెడ్డి , జిల్లా నాయకులు మధు, దుబ్బాక జగన్,జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివ,నాగరాజు,నరేష్,సాయినాథ్ సహాయ కార్యదర్శి రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు తీగుల శ్రీనివాస్ జగన్ రాజు ,ఉదయ్, నరేందర్ భవాని శంకర్ కార్తీక్ నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "శ్రీకృష్ణ హొటల్"ప్రారంభోత్సవం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

శనివారం 130 –సుభాష్ నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీలో బిఆర్ఎస్ నాయకులు ఆటో బలరాం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీకృష్ణ హొటల్" ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...వినియోగదారులకు సరికొత్త రుచులను పరిచయం చేస్తూ శ్రీకృష్ణ హొటల్ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈకార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు బిజిలి సాంబయ్య, కుంట సిద్ధిరాములు, యేసు, నదీమ్ రాయ్, కుంటి మల్లేష్, కాలే నాగేష్, కాలే గణేష్, నల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.





# వైద్య వృత్తి పవిత్రమైంది

## డాక్టర్ సక్కుబాయి సేవలు చిరస్మకరణీయం

## ఃఎమ్మెల్యే పద్మరావు గౌడ్.

సికింద్రాబాద్ ఫిబ్రవరి1 ప్రజాకలం ప్రతినిధి

ఉత్తమ వైద్యులకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుంది,సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైనందని సికింద్రబాద్ ఎమ్మెల్యే పద్మరావు గౌడ్ కొనియాడారు. సికింద్రబాద్ కు చెందిన చెందిన వైద్యాధికారిణి డాక్టర్ సక్కు బాయి సేవలు మరువలేమని ఆ సందర్భంగా తెలిపారు.ప్రజల ఆదరణ పొందిన వైద్యులకు నిరంతరం గుర్తింపు ఉంటుందని ఆయన వెల్లడించారు. సుదీర్ఘకాలం పాటు వైద్య సేవలు అందించిన ఆమె పదవీ విరమణను పురస్కరించుకొని సితాఫలమండీ లోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా భవానీ సుందర్ రాజన్

## ప్రభుత్వ ఫలాలు అందరికి అందిస్తాని హామీ

కంటోన్మెటంట్ ఫిబ్రవరి 1 ప్రజాకలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజికవర్గం అధ్యక్షురాలిగా భవానీ సుందర్ రాజన్ ను నియమిస్తు కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీత ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా అమెకు దృవపత్రాలను అందజేశారు. దీనితో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తాని ఆమె వెల్లడించారు. కాగా శ్రీగణేష్ స్థానిక ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రాబోయే రోజుల్లో స్థానికంగా బలోపేతం చేసేందుకు ప్రజల మద్యలో ఉంటి పని చేస్తామని ఆమె వివరణ ఇచ్చారు.



# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్


హైదరాబాద్,ఫిబ్రవరి01 (ప్రజా కలం ప్రతినిధి)



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నాల నిధులు ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ విమర్శించారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు వరాలను కురిపించారని ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్షతను కేంద్ర బిజెపి ప్రభుత్వం చూపిస్తుందన్నారు. సంవత్సర కాలంలో 30 సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఏం సాధించి పెట్టారో చెప్పాలన్నారు.తెలంగాణ తరపున బిజెపిలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఎనిమిది మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించి పెట్టారో కూడా ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదు తెలంగాణ ప్రాంతానికి ప్రయోజనాలను లేవని విలువ కూడ ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు.

# మనుషులు ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుంది

కూకట్ పల్లి :మనుషులు ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని తద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బోరబండ మోతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 555 ఫిట్నెస్ సెంటర్ ను ఆయన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ ....చిన్నప్పటి నుంచే ప్రతి వ్యక్తి శారీరక మానసిక దృఢత్వానికి కృషి చేయాలని సూచించారు. ఆటలు ఆడటం శారీరిక శ్రమ చేయడం ద్వారా మనిషి పూర్తిస్థాయి ఆరోగ్యం గా ఉంటాడని అన్నారు బండి రమేష్. మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఎవరికి వారు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నార్న ఏ వయసు వారైనా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం ద్వారా జీవన కాలాన్నిపెంపొందించు కోవచ్చున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటేష్ గౌడ్ తో పాటు హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా, ఫసియుద్దీన్, కాంగ్రెస్ నాయకులు నవీన్ కుమార్, రఘు.కాంగ్రెస్ యూత్ నాయకులు , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# వైద్యులు నిర్లక్ష్యమే ప్రాణం తీసింది

## బాధితురాలి మాధురి తమకు న్యాయం చేయాలని డిమాండ్




కంటోన్మెంట్ :ఫిబ్రవరి 1 ప్రజా కలం ప్రతినిధి

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోయిన్ పల్లిలోని వీఆర్ ఆసుపత్రిలో మృతి చెందిన మధుసూదన్ గౌడ్ మృతికి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆయన కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మయ్యారు.తన భర్త మరణించి వారం రోజులు గడుస్తున్న నేపథ్యంలో తమకు ప్రభుత్వం, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కడుపునొప్పి సమస్యతో ఆసుపత్రిలో చేరిన తన భర్తకు వైద్యులు సరైన వైద్యం అందించకపోవడం మూలంగానే ఆయన మృత్యువాత పడ్డట్లు మధుసూదన్ గౌడ్ భార్య మాధురి ఆరోపించారు. తన భర్తను ఆసు పత్రిలో చేర్చిన రాత్రి నుండి చూడనివ్వకుండా వైద్యు లు తనను నిలువరించారని పేర్కొన్నా రు.ఆసుపత్రి వైద్యుల చికిత్స విషయంలో అనుమానం వచ్చి వేరే ఆసుపత్రిలో చేర్పిస్తామని చెప్పినప్పటికీ చికిత్స ఇస్తున్నట్లు నమ్మబలికినట్లు తెలిపారు .తమ కుటుంబానికి ఆధారమైన తన భర్త మరణం తీవ్రంగా కలచివేసిందని వాపోయారు. కుటుంబ పోషణ భారమైందని, కూతురు విద్యతోపాటు ఆమె వివాహం చేయాల్సి ఉందని ఖర్చులు కూడా భారమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తన కూతురుకు తనకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇలాంటి ఆసుపత్రిల పై ప్రభుత్వం, వైద్యరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బాధితులకు అండగా నిలిచిన తెలంగాణ ఎంఆర్పీఎస్ నాయకులు ఇటీవల విఆర్ హాస్పిటల్ లో మృతి చెందిన మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ ఎంఆర్పిఎస్ నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి అండగా నిలిచారు. బాధిత కుటుంబా నికి న్యాయం జరిగే వరకూ వారి పక్షాన పోరాడుతామని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యమే మధుసూదన్ గౌడ్ మృతికి కారణమని, హోమియోపతి వైద్యుడితో వైద్యం చేయించడం ఎంతవరకు సమంజస మని ప్రశ్నించారు. ఇదే అంశంపై మేడ్చల్ వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి ఫిర్యాదు చేసినట్లు ఇలాంటి ఆసుపత్రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల ప్రాణాలు రక్షించాల్సిన బాధ్యత వైద్యారోగ్య శాఖ అధికారులతో పాటు ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com